RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 265 శుక్రవారం 25 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## పహల్గామ్ ఉగ్రదాడి..

# తెలంగాణలో హై అలెర్ట్

- ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్..
- దేశంలో మనోభావాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు.



కశ్మీర్: జమ్మూ కశ్మీర్‌లోని పహెల్గాం లో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గురువారం సమావేశమైంది. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్.. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. పాక్ కుట్ర పన్నిన ఈ దాడి మన ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యక్ష దాడి అని తెలిపింది. ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు వెల్లడించింది. ఉగ్రవాదులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని దీనికి గాను కేంద్ర ప్రభుత్వం తన అధికారా లన్నింటినీ ఉపయో గించుకోవాలని సూచించింది. ఘటనకు దారి తీసిన ఇంటలిజెన్స్ వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర మిగతా..2లో

## ఉగ్రదాడిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి..

## సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ డిమాండ్



- ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు వెల్లడించింది.
- 'ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై సీడబ్ల్యూసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## కుంభమేళా తరహాలో బీఆర్ఎస్

# రజతోత్సవ సభ జరగబోతుంది

తెలంగాణ బాగుండాలని బీఆర్ఎస్ నాయకులు కోరుకుంటారని..

16 నెలల కాంగ్రెస్ పాలనలో 16 పనులు కూడా కాలేదని విమర్శించారు.

కాంగ్రెస్ నాయకులు అవాకులు, చెవాకులు, పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.



హైదరాబాద్ : తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్షగా నిలబడేది గులాబీ జెండా మాత్రమేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ బాగుండాలని బీఆర్ఎస్ నాయకులు కోరుకుంటారని.. కానీ కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాత్రం తమకు ఓట్లు బాగా రావాలని అనుకుంటున్నారని విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజల మధ్య చీలక తీసుకొచ్చి ఓట్లు పొందేందుకు ప్రయత్నాలు చేస్తుంటాయని మండిపడ్డారు. మిగతా..2లో

## కూటమి ప్రభుత్వ అప్పులు, సంపద సృష్టిలో స్పష్టత కొరవడిందన్న బుగ్గన




- చంద్రబాబు అనుభవం దృష్ట్యా ప్రజలు నమ్మకం ఉంచారని వ్యాఖ్య
- క్షేత్ర స్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని మండిపాటు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆర్థిక పరిస్థితి మెరుగుపడలేదని,

## ఈనెల 26న మత్స్యకార భరోసా

# స్వయంగా అందజేయనున్న సీఎం చంద్రబాబు

- ఈనెల 26న మత్స్యకార భరోసా లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి మొదలు
- ఈ నెల 26న అమరావతి నుంచి విశాఖ మీదుగా బుడగట్లపాలెం వెళ్లనున్న సీఎం
- రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం



వివరాలు 2లో..

అమరావతి : ఈ నెల 26వ తేదీ నుంచి మత్స్యకార భరోసాను సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని స్వయంగా సీఎం అందజేయనున్నారు. భృతిని అందజేసి వారితో ముఖాముఖి : రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇప్పటికే ప్రభుత్వం మంత్రివర్గంలో ఆమోదించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 26న అమరావతి నుంచి విశాఖ మీదుగా బుడగట్లపాలెం వెళ్లనున్న సీఎం మత్స్యకారులకు భృతిని అందజేసి వారితో ముఖాముఖి నిర్వహించనున్నారు. ప్రజావేదిక నిర్వహణతో పాటు పార్టీ నేతలతోనూ సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం తిరిగి విశాఖ మీదుగా అమరావతికి ముఖ్యమంత్రి రానున్నారు. ఏటా చేపల నిషేధం అమలు మిగతా..2లో


## కర్రెగుట్టలపై రెండు రోజులుగా

# బాంబుల వర్షం..



- దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది.
- ప్రజలు ఎవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని హెచ్చరించారు.
- మరోవైపు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలంటున్న పౌరహక్కుల నేతలు కాల్పులు తక్షణం

## భారత పర్యటన ముగించుకుని అమెరికా బయల్దేరిన జేడీ వాన్స్



- నాలుగు రోజుల పాటు భారత్ లో పర్యటించిన అమెరికా ఉపాధ్యక్షుడు
- ప్రధాని మోదీతో చర్చలు
- భారత్ లోని చారిత్రక ప్రదేశాల సందర్శన
- నేడు జైపూర్ నుంచి వాషింగ్టన్ పయనం

ఢిల్లీ: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భారత పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. మిగతా..2లో

## అలా అడిగి మరీ చంపారంటే

# ఎంతటి దారుణం.. ఉగ్రదాడిపై పవన్

- ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు.
- ఏం జరిగిందో వారు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.
- ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.
- ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



నెల్లూరు, ఏప్రిల్ 24: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళులర్పించారన్నారు. మిగతా..2లో

## మోడీ, అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి..

# ఉగ్రదాడిపై షర్మిల సంచలన ట్వీట్

- దేశంలో శాంతి భద్రతలు గొప్పగా ఉన్నాయని ప్రధాని మోడీ ఒక క్యాంపెయిన్ నడిపారు.
- మోడీ శ్రమ దేశ భద్రత కోసం పెట్టి ఉంటే బయట వాళ్ళు చొరబడే పరిస్థితి లేదు' అని షర్మిల ఎక్స్‌లో రాసుకొచ్చారు.



2లో

జమ్మూకశ్మీర్ : జమ్మూకశ్మీర్ లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి మనం దేశం మీద జరిగిన దాడి. దేశంలో శాంతి భద్రతలు గొప్పగా ఉన్నాయని ప్రధాని మోడీ ఒక క్యాంపెయిన్ నడిపారు. పెద్ద పెద్ద బోర్డులు పెట్టారు. ఇది చూసి ఏటా రెండు కోట్ల మంది కశ్మీర్‌కు వెళ్తున్నారు. ఇలాంటి ప్రాంతంలో సెక్యూరిటీ లోపం ఎందుకు? ఇది ముమ్మాటికి భద్రత లోపమే. మిగతా..2లో

# తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు: రెండు రోజులు వడగాల్పుల హెచ్చరిక!

- తెలంగాణలో రాబోయే 2 రోజులు ఎండల తీవ్రత అధికం
- సాధారణం కన్నా 2-3 డిగ్రీలు పెరగనున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- రేపు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రమాదం
- ఉపరితల ద్రోణి ప్రభావంతో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తిరిగి పెరిగే అవకాశం ఉందని, రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత గణనీయంగా అధికమవుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ కేంద్రం విడుదల చేసిన తాజా బులెటిన్ ప్రకారం, రాబోయే 48 గంటల్లో రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిల కంటే 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో నేడు, రేపు అక్కడక్కడా వడగాల్పులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రాత్రి సమయాల్లో కూడా ఉక్కపోత, వేడి వాతావరణం అధికంగా ఉంటుందని తెలిపింది. అయితే, ఈ తీవ్రమైన ఎండల నుంచి కాస్త ఉపశమనం కలిగించే వార్తను కూడా వాతావరణ కేంద్రం అందించింది. ఉత్తర, దక్షిణ భారత ప్రాంతాల మధ్య ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణం మారే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా..2లో



వివరాలు 2లో..

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 25 - 04 - 2025

## ఈనెల 26న మత్స్యకార భరోసా

# స్వయంగా అందజేయనున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

రొయ్యలు, చేపలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. ఇందుకు 2 నెలల సమయం పడుతుంది. తద్వారా ఇవి మత్స్యకారుల ఉపాధికి దారి చూపుతాయి. ఈ కారణంతోనే ఏటా చేపల నిషేధం అమలులో ఉంటుంది. ఈ సమయంలో మర, ఇంజిన్ బోట్లు వేటకు దూరంగా ఉండాలి. కర్ర తెప్పలకు ఎలాంటి ఆంక్షలు ఉండవు. మత్స్యకారులు నిబంధనలు అతిక్రమించకుండా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేస్తుంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 15 ఏళ్ల కిందటి వరకు బియ్యం ఇచ్చేవారు. ఆ తర్వాత నగదు అందిస్తూ వస్తున్నారు. అర్హత కలిగిన వారికి మత్స్యకార భరోసా కింద రూ.20 వేల చొప్పున ఇవ్వనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఇంజిన్ తెప్పకు ఆరుగురు, పెద్ద మర పడవలకు 8 మంది ఉంటారు. చేపల వేట నిషేధానికి సంబంధించి గ్రామాల వారీగా ఉద్యోగులకు సూచనలు చేశామని అధికారులు తెలిపారు. మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించి చేపల వేటకు వెళ్తే కేసులు నమోదు చేయడంతోపాటు సంక్షేమ పథకాల లబ్ధికి దూరమవుతారని హెచ్చరించారు.

## తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

# : రెండు రోజులు వడగాల్పుల హెచ్చరిక!

మొదటి పేజి తరువాయి

దీని ఫలితంగా శుక్రవారం, శనివారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఈ వర్షాలు ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో కూడి ఉండొచ్చని అంచనా వేసింది. కాబట్టి, రానున్న రెండు రోజులు ప్రజలు ఎండ తీవ్రత, వడగాల్పుల నుంచి రక్షణ పొందాలని, ఆ తర్వాత కురిసే అకాల వర్షాల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## మోడీ, అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి..

# ఉగ్రదాడిపై షర్మిల సంచలన ట్వీట్

మొదటి పేజి తరువాయి

టూరిస్టులపై కాల్పులు జరుపుతుంటే ఆర్మీ వాళ్ళు లేనే లేరు. ఒక కన్ను వేసి ఉంచే వాళ్ళు లేనే లేరు. ప్రొటెక్షన్ కోసం ఉండే సెక్యూరిటీ కూడా లేదు. ఇంతమంది చనిపోయారు అంటే ప్రభుత్వ లోపమే. ఉగ్రవాదం కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. మోడీ చౌకిదార్ అని చెప్పుకుంటున్నారు. ఇదేనా చౌకిదార్ తనం. ఈ ఘటనకు అమిత్ షా, మోడీ బాధ్యత వహించి రాజీనామాలు చేయాలి. ఇది ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్. ఇవాళ నిఘా వ్యవస్థ దేశం కోసం పనిచేయడం లేదు. ఇండియా ఇంటెలిజెన్స్ అంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వాళ్ల మీద పనిచేస్తుంది.

### ఉగ్రదాడి మృతులకు పవన్ కన్నీటి నివాళి

ఇంత ఘోరంగా సెక్యూరిట విఫలం కావడం దారుణం. వీళ్లకు అధికారంలో ఉండే హక్కు లేదు. వీళ్ళు దేశానికి చౌకిదార్ కాదు.. బీజేపీకి చౌకిదార్లు. ఈ దేశ దర్యాప్తు వ్యవస్థలను సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. నిఘా వ్యవస్థ బలం అంతా మోడీ కోసం పని చేస్తుంది. దేశ భద్రతను గాలికొదిలేశారు. ఇది ముమ్మాటికి కేంద్రం తప్పిదమే. ఈ ఘటనలో ఒక ముస్లిం కూడా చనిపోయారు. దేశంలో ఉన్న ముస్లింలను చెడ్డవాళ్ళు అని చూపించే ప్రయత్నం చేస్తున్నారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. ఈ దేశంలో మతం పేరుతో యుద్ధం చేస్తున్నారు. ఈ దేశంలోనే ఇంటర్నల్‌గా భద్రత లేదు. అన్ని మతాలు సమానం అనే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్రవాదులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. మోడీ శ్రమ దేశ భద్రత కోసం పెట్టి ఉంటే బయట వాళ్ళు చొరబడే పరిస్థితి లేదు' అని షర్మిల ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## ఉగ్రదాడిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి..

# సీడబ్లూసీ భేటీలో కాంగ్రెస్ డిమాండ్

మొదటి పేజి తరువాయి

కశ్మీర్: జమ్మూ కశ్మీర్‌లోని పహెల్గాం లో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గురువారం సమావేశమైంది. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్.. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. పాక్ కుట్ర పన్నిన ఈ దాడి మన ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యక్ష దాడి అని తెలిపింది. ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు వెల్లడించింది. ఉగ్రవాదులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని దీనికి గాను కేంద్ర ప్రభుత్వం తన అధికారాలన్నింటినీ ఉపయోగించుకోవాలని సూచించింది. ఘటనకు దారి తీసిన ఇంటలిజెన్స్ వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పేర్కొంది.

### : పెహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత ముంబైలో హై అలర్ట్

ఈ మేరకు ఉగ్రదాడిని ఖండిస్తూ సీడబ్లూసీ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. 'ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై సీడబ్లూసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. మృతుల కుటుంబాలను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోంది. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. దేశంలో మనోభావాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. ఈ టైంలో కాంగ్రెస్ శాంతి కోసం విజ్ఞప్తి చేస్తోంది' అని తీర్మానంలో పేర్కొంది. ఐక్యత, అంకితభావం ద్వారా మాత్రమే ఉగ్రవాదాన్ని ఎదుర్కోగలమని తెలిపింది. భారత్‌లో లక్షలాది మంది యాత్రికులు ఉన్నారని వారి భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించాలని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం అత్యంత కీలక సమావేశం.. అమిత్ షా, రాహుల్ గాంధీ హాజరు ఈ విషాదాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించింది. ఈ టైంలో ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉందని తెలిపింది. అంతకుముందు ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులర్పించడానికి కాంగ్రెస్ నాయకులు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ , సీనియర్ నేతలు జైరాం రమేష్, పవన్ ఖేరా, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఉగ్రదాడిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి..

# సీడబ్లూసీ భేటీలో కాంగ్రెస్ డిమాండ్

మొదటి పేజి తరువాయి

### పెహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత ముంబైలో హై అలర్ట్

ఈ మేరకు ఉగ్రదాడిని ఖండిస్తూ సీడబ్లూసీ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. 'ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై సీడబ్లూసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. మృతుల కుటుంబాలను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోంది. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. దేశంలో మనోభావాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. ఈ టైంలో కాంగ్రెస్ శాంతి కోసం విజ్ఞప్తి చేస్తోంది' అని తీర్మానంలో పేర్కొంది. ఐక్యత, అంకితభావం ద్వారా మాత్రమే ఉగ్రవాదాన్ని ఎదుర్కోగలమని తెలిపింది. భారత్‌లో లక్షలాది మంది యాత్రికులు ఉన్నారని వారి భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించాలని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం అత్యంత కీలక సమావేశం.. అమిత్ షా, రాహుల్ గాంధీ హాజరు ఈ విషాదాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించింది. ఈ టైంలో ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉందని తెలిపింది. అంతకుముందు ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులర్పించడానికి కాంగ్రెస్ నాయకులు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ సీనియర్ నేతలు జైరాం రమేష్, పవన్ ఖేరా, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఇటు ఎండలు.. అటు వర్షాలు..

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. ఓ వైపు తీవ్రమైన ఎండలు దారెత్తిస్తున్నాయి.. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. అలాగే.. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదలచేసింది. రాబోవు మూడు రోజులు వర్షాలతో పాటు.. ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ పేర్కొంది. వివరాల ప్రకారం.. ఉత్తర ఛత్తీస్‌గఢ్ %ఽ% పొరుగు ప్రాంతం నుండి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి ఇప్పుడు మధ్య ఛత్తీస్‌గఢ్ నుండి విదర్భ, తెలంగాణ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉంది. ఆంధ్ర ప్రదేశ్ మరియు యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ - నైరుతి గాలులు వీస్తున్నాయి. ఏపీలో మరో మూడు రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచింది. ఏపీలో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటాయి.. సాధారణం కంటే 2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. ఏపీలో 11జిల్లాలకు వాతావరణ శాఖ హై అలర్ట్ ఇచ్చింది.

వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు :

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం :-

గురువారం, శుక్రవారం, శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-

గురువారం, శుక్రవారం వాతావరణం పొడిగా ఉండే అవకాశముంది .

# అలా అడిగి మరీ చంపారంటే ఎంతటి దారుణం.. ఉగ్రదాడిపై పవన్

మొదటి పేజి తరువాయి



ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు. వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. రేపు (శుక్రవారం) వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.

### ఆ ఆపరేషన్‌తో తెలంగాణకు సంబంధం లేదు

కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారాయత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

## కూటమి ప్రభుత్వ అప్పులు,

# సంపద సృష్టిలో స్పష్టత కొరవడిందన్న బుగ్గన


మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంపద సృష్టిలో వెనుకబడి, అప్పులు చేయడంలో మాత్రం ముందుందని వైసీపీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆర్థిక పరిస్థితి మెరుగుపడలేదని, అప్పులు, సంపద సృష్టి విషయంలో స్పష్టత కొరవడిందని అన్నారు. ప్రభుత్వ అప్పుల లెక్కలపై ప్రజల్లో గందరగోళం నెలకొందని బుగ్గన పేర్కొన్నారు. అప్పుల గణాంకాలను కొందరు 'మట్కా లెక్కల' మాదిరిగా చెబుతున్నారని ప్రజలు అనుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సంపద సృష్టిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వంపై ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం దృష్ట్యా నమ్మకం ఉంచారని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని ఆయన అన్నారు. కేంద్రంలో మద్దతు ఉందని చెప్పుకుంటున్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో ఎటువంటి సానుకూల మార్పు కనిపించడం లేదని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్ర పన్నుల ఆదాయం రూ. 81,400 కోట్లుగా ఉందని బుగ్గన గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ ఆదాయం, తమ హయాంతో పోలిస్తే 7.5 శాతం తక్కువగా ఉందని, సంపద సృష్టి తగ్గిపోయిందని ఆయన ఆరోపించారు. "సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ.. ఇదే కూటమి ప్రభుత్వ పనితీరు" అని ఆయన ఎద్దేవా చేశారు. తాము సామాన్య ప్రజల సంక్షేమం కోసం పాలన సాగించామని, వైసీపీ అప్పులు చేసిందని విమర్శించే కూటమి ప్రభుత్వం, అంతకంటే ఎక్కువ అప్పులు చేసి ఆ నిధులను ఎవరికి పంచుతోందని ఆయన నిలదీశారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలైన పథకాలు ప్రస్తుతం ప్రజలకు అందడం లేదని బుగ్గన ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, కూటమి ప్రభుత్వం ఇస్తామన్న హామీలు, పథకాలు కూడా కార్యరూపం దాల్చడం లేదని విమర్శించారు. మరి ఈ పరిస్థితుల్లో రాష్ట్ర సంపద అంతా ఎక్కడికి వెళుతోందని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

## భారత పర్యటన ముగించుకుని

# అమెరికా బయల్దేరిన జేడీ వాన్స్

మొదటి పేజి తరువాయి



ఇవాళ ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు తిరుగు పయనమయ్యారని అధికార వర్గాలు వెల్లడించాయి. వాన్స్ వెంట భార్య ఉష వాన్స్, వారి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇటీవల ప్రధాని మోదీతో భేటీ అనంతరం... వాన్స్ కుటుంబం సోమవారం (ఏప్రిల్ 21) రాత్రి ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకుంది. మరుసటి రోజు, మంగళవారం (ఏప్రిల్ 22) నాడు వారు చారిత్రక అంబర్ కోటను సందర్శించారు. అనంతరం జైపూర్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో జేడీ వాన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. బుధవారం (ఏప్రిల్ 23) నాడు వాన్స్ కుటుంబం ఆగ్రా నగరాన్ని సందర్శించింది. అక్కడ వారు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తాజ్ మహల్ అందాలను తిలకించారు. ఆగ్రా పర్యటన అనంతరం వారు తిరిగి జైపూర్ చేరుకున్నారు. జేడీ వాన్స్ తన భారత పర్యటనను సోమవారం (ఏప్రిల్ 21) ఢిల్లీలో ప్రారంభించారు. తొలుత వారు ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత దేశ రాజధానిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నాలుగు రోజుల పర్యటన అనంతరం వారు జైపూర్ నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లారు.

### ప్రాధాన్యత కోల్పోయిన వాన్స్ పర్యటన!

ఓవైపు, విశిష్ట అతిథి జేడీ వాన్స్ పర్యటన కొనసాగుతున్న తరుణంలోనే జమ్మూకశ్మీర్ లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దాంతో, ఆయన పర్యటన గురించి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపలేకపోయారు. భారత కేంద్ర ప్రభుత్వం కూడా వాన్స్ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం తప్పించి, ఇంకెలాంటి ప్రాముఖ్యతను ఇవ్వలేకపోయింది. సాధారణ పరిస్థితుల్లో అయితే, జేడీ వాన్స్ భారత పర్యటన మీడియాలో ప్రముఖంగా కనిపించేది. కేంద్ర ప్రభుత్వం దృష్టి అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతమై ఉండేది. ఉగ్రదాడి నేపథ్యంలో మీడియా దృష్టి అంతా అటువైపు మళ్లడంతో, జేడీ వాన్స్ పర్యటన వివరాలు కొన్ని ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశాకే చాలామందికి తెలిసింది.

# కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం..

మొదటి పేజి తరువాయి



ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవుతోంది. కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం కురిపిస్తున్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న సమాచారంతో హెలికాప్టర్లు, డ్రోన్లతో దాడులు చేస్తున్నారు. బీజాపూర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉదయం ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్రెగుట్టలలో దాదాపు 1000 మంది మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం. అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు తెలుస్తోంది. వీరిలో కమాండర్ స్థాయి నేతలు, మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చింది. దీంతో ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. భీమవరంపాడు, పూజారీ కాంకేర్, పామేడు అటవీ ప్రాంతాల్లో కాల్పుల మోత మోగుతోంది. కూంబింగ్ నేపథ్యంలో కర్రెగుట్ట దండకారణ్యంలోని పలు గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు. రెండు రోజులుగా ఈ కూంబింగ్ కొనసాగుతోంది. మందుపాతరలు అమర్చామని ఇప్పటికే మావోయిస్టులు లేఖల ద్వారా ప్రకటించారు. ప్రజలు ఎవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని హెచ్చరించారు. దీంతో గాలింపు అత్యంత అప్రమత్తంగా కొనసాగుతోంది. బుధవారం(ఏప్రిల్ 23) 3 వేల మందితో కూంబింగ్ చేపట్టగా.. గురువారం(ఏప్రిల్ 24) ఉదయం అదనంగా మరో 2 వేల మందిని రప్పించారు. దీంతో ఈ 5 వేల మంది భద్రతా సిబ్బంది కర్రెగుట్టల అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. కర్రెగుట్టల ఏరియాను కలిపే గ్రామాలకు రాకపోకలను సైతం బలగాలు మూసివేశాయి. మరోవైపు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలంటున్న పౌరహక్కుల నేతలు కాల్పులు తక్షణం ఆపేయాలని డిమాండ్ చేస్తున్నారు. తాజా పరిణామాలతో ఏజెన్సీ గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొంది.

# కుంభమేళా తరహాలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగబోతుంది

మొదటి పేజి తరువాయి



వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగణాన్ని పార్టీ శ్రేణులతో కలిసి గురువారం నాడు ఎమ్మెల్సీ కవిత పరిశీలించారు. కాంగ్రెస్‌ది చేతగాని ప్రభుత్వమని ప్రజలకు తెలిసిపోయిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో 16 పనులు కూడా కాలేదని విమర్శించారు. దేశానికే సేవలు అందించడానికి టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందామని వివరించారు. పరిణితి చెందడం ప్రకృతి ధర్మమని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిందంటే అది ప్రజల కోరుకున్న రెవల్యూషన్ అని చెప్పారు. రజతోత్సవం ఎందుకు చేసుకుంటున్నారని కొంతమంది వెకిలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు అవాకులు, చెవాకులు, పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడే మాటలను ప్రజలు క్షమించరని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలోని మహిళా నాయకత్వాన్ని పటిష్ఠం చేయడానికి కేసీఆర్ రోడ్ మ్యాప్ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ ప్రజల విజయాన్ని ప్రపంచానికి చాటడానికే బీఆర్ఎస్ రజతోత్సవ సభ అని చెప్పారు. తెలంగాణ అస్తిత్వం కోసం 2001లో కేసీఆర్ పిడికిలి బిగించి ఉద్యమాన్ని మొదలుపెట్టారని గుర్తుచేశారు. ఉద్యమం మొదలుపెట్టినప్పుడు ఉత్పన్నమైన అన్ని అనుమానాలను కేసీఆర్ పటాపంచలు చేశారన్నారు. ఒక రక్తం చుక్క కూడా చిందించకుండా రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా గుండె ధైర్యంతో బీఆర్ఎస్ పార్టీని, తెలంగాణను కాపాడుతూ వచ్చారని అన్నారు. తెలంగాణ ఉట్టిగనే రాలేదు%ౌ% కేసీఆర్ మేధస్సును కరిగిస్తే వచ్చిందని అన్నారు. తెలంగాణ రాజకీయ కుట్రలను ఛేదించి తెలంగాణ వాదాన్ని ప్రజల్లో నిలబెట్టారని అన్నారు. తెలంగాణ నవ యువకుల కోసం రజతోత్సవ సభ జరుగుతుందని స్పష్టం చేశారు. సభకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కుంభమేళా తరహాలో రజతోత్సవ సభ జరగబోతుందని చెప్పారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రతీ ఒక్కరు సభకు రావాలని ఆహ్వానించారు. మహిళా సాధికారతకు కేసీఆర్ బాటలు వేశారని.. మున్సిపాలిటీల్లో, మార్కెట్ కమిటీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని.. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఆడబిడ్డల కోసం ప్రతి జిల్లాలో హాస్టల్‌తో కూడిన డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశారని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. మహిళలు భారీ ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతులు గుండెలపై చేయి వేసుకొని పడుకునే పరిస్థితిని కేసీఆర్ సృష్టిస్తే.. కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి లక్షలాది ఎకరాలు ఎండిపోయేలా చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతులంతా గులాబీ దండులా రజతోత్సవ సభకు కదలిరావాలని కోరారు. తెలంగాణలోని ప్రజాస్వామ్యులంతా కూడా సభకు కదిలిరావాలని.. సోషల్ మీడియా సైనికులు కూడా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# భూ భారతి చట్టంతో కబ్జాలు ఆక్రమణలు ఇకపై ఉండవు

**భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండటం చే సమస్యలు పరిష్కారం అవుతాయని**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేనా న్యూస్, ఏప్రిల్ 24 :** భూ కబ్జాలు ఆక్రమణలు ఇకపై ఉండవని, భూమికి మరింత భద్రత కలిగించేందుకు భూభారతి చట్టం ప్రభుత్వం తీసుకు వచ్చిందని ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ వెల్లడించారు. గురువారం మోత్కూర్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతరావు తో కలిసి భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు.భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలనే ధృడ సంకల్పంతో చట్టాన్ని తీసుకొచ్చిందని ఇకనుంచి శాశ్వత పరిష్కారం లభించనుందని వివరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రైతుకు ఇక పై భూ సమస్య ఉండదని, రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ప్రవేశ పెట్టిందని (ఆరో ఓ ఆర్ చట్టం తో) భూ సమస్య పరిష్కారం అవుతుందని, ధరణిలో పరిష్కారం కానీ సమస్యలన్నీ భూభారతిలో అప్పిలు వ్యవస్థ ఉన్నందున పరిష్కారం అవుతాయన్నారు.భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు.భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ...ధరణి లో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు.ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు.భూమి ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేందుకు భూభారతి చట్టం ఉపకరిస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందరికీ ధీమా కలిగిస్తుంది అన్నారు.పోచంపల్లి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి ఆర్డీఓలు కృష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులను అధికారులు దృష్టికి

**ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేసి ,వెంటనే రవాణా చేయాలి**

**అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకొని ధాన్యం పడవ కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 24 :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న, రైతులు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, కలెక్టర్ హనుమంతరావు సూచించారు. గురువారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ధాన్యం కొనుగోళు వేగవంతం చేసి ,వెంటనే రవాణా చేయాలని తెలిపారు.అకాల వర్షాలు వచ్చే అవకాశాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని రైతులను కోరారు.ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని,టార్పాలిన్ల ను అందుబాటులో ఉంచుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి అన్నారు.ఐకెపి ,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అప్రమత్తం ఉండాలి అని వివరించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి మిల్లర్ల కు తరలించాలి అని ఆదేశించారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు. తెచ్చిన ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా మాయిశ్చర్ మీటర్ ద్వారా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్ల నిర్వహణ ను సజావుగా నిర్వహిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ప్రశ్నించారు. తేమ శాతాన్ని పరిశీలిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చుకొని విక్రయించుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం వేసవికాలం దృశ్య ఎండ ప్రభావం తట్టుకోవడానికి చల్లవ నీడకై టెంట్ వేయాలి అన్నారు.త్రాగునీరు ఏర్పాటు , వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను సిబ్బంది రికార్డులలో నమోదు చేస్తూ తేమశాతం వచ్చే వరకు రోజువారీగా రైతుకు తెలియ పరచాలన్నారు.రైతును అప్రమత్త పరుస్తూ ఎప్పటికప్పుడు తేమశతాన్ని పరిశీలిస్తూ తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ ఎంట్రీలు చేయాలన్నారు. కలెక్టరు వెంట ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాలో నిర్వహించిన పేద ప్రజలందరికీ పునర్ నివాసం కల్పించాలి

**డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలి**

**హైదరాబాద్ జిల్లా నాలుగవ మహాసభలు విజయవంతం**



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల బస్తీలలో నివసిస్తున్న అమాయకమైన పేద ప్రజల కూలి చేసుకొని పైసా పైసా కూడా పెట్టుకునేవారు ఇల్లు నిర్మించుకుంటే మహా నగర అభివృద్ధి మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హైడ్రాన్ని తీసుకొచ్చి నిర్దాక్షిణ్యంగా పేదల ఇల్లు ను బుల్డోజర్లతో కూల్చివేసినారు ఈ పేద ప్రజలంతా గూడు చెదిరిన పక్షుల వలె చెట్టుకొకరు పుట్టుకొకరు అయినారు కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తక్షణమే స్పందించి వారికి పురాణవాసం కింద నష్టపరిహారం చెల్లించి అట్లాగే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ప్రజా పాలన పేరుతో ప్రజల్ని మోసం చేయవద్దని కోరుతున్నాము ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన నినాదంతో ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ 9 అక్టోబర్ 2017 ఏర్పడిన నాటినుండి నేటి వరకు ఆటో పోట్లను నిర్బంధాలను ఎదుర్కొని తన లక్ష్యం వైపు ప్రయాణిస్తూ నేడు హైదరాబాద్ జిల్లా నాలుగో మహాసభలను విజయవంతంగా జరుపుకు నీ ప్రజాస్వామ్య తెలంగాణ సాధన దశగా భవిష్యత్తు పోరాటానికి పూనుకొని ముందుకెళ్తుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఆర్ నాగభూషణం ,జక్కుల వెంకటయ్య రైతన్న సమితి కడమంచి రాంబాబు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్తన్న. అంజయ్య తదితరులు పాల్గొన్నారు మరియు నూతన కమిటీ ఎన్నుకున్నారు.నూతన కమిటీ బి ముత్తయ్య అధ్యక్షుడు ఉపాధ్యక్షులు విజయ్ కృష్ణ ఎల్లయ్య సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొల్లారి అంజయ్య, సహాయ కార్యదర్శి టి.శ్రీనివాసులు,ఉప్పల సోమయ్య కార్యవర్గ సభ్యులు జి ఆంజనేయులు,ప్రవీణ్ బోనాల రాజు,బండి రమేష్ తదితరులను ఎన్నుకున్నారు.

# అమైెండ్మెంట్ బిల్లు 2025 రద్దు చేయాలి

**న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి**

**ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తరపున పహల్గం లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం**

**బుక్లెట్ ఆవిష్కరించిన. సూదగాని శ్రీహరి.**




**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 24 :** న్యాయవాదుల రక్షణ బిల్లు 2025 రద్దు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు ) జిల్లా సహాయ కార్యదర్శి,గుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి కోరారు. అమెండ్మెంట్ బిల్లు 2025 న్యాయవాదులకు నష్టం కలిగించే వాటిన్నిటిని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర కమిటీ బుక్లెట్లు రూపంలో తీసుకురావడం జరిగిందని తెలిపారు .ఆ బుక్లెట్లను ఆవిష్కరించడం జరిగింది అనంతరం, ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ ,అనంతు నాగ్ జిల్లా లో పహలగంలోని బైరసు మైదానంలో 26 మంది హిందూ మతస్తులను పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాల్పులు జరిపి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ యాదాద్రి కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించడం జరిగిందన్నారు. న్యాయవాదులపై దేశంలో ప్రతి రోజూ ఎదో కోర్టు న్యాయవాదుపై దాడులు జరుగుతున్నయన్నారు ప్రభుత్వ రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. న్యాయవాదుల వృత్తి మనుగడకు ఇబ్బంది కలిగించే న్యాయవాద అమెండ్మెంట్ బిల్లు 2025 ను రద్దు చేయాలని కోరారు . ఈ మధ్యకాలంలో భారతదేశం లోపట ఏదో ఒక ప్రాంతంలోని కోర్టులలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అదేవిధంగా న్యాయవాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెంట రమేష్, జనరల్ సెక్రెటరీ ఐరేని కృష్ణ , ట్రెజరర్ దండబోయిన గణేష్ యాదవ్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ నెంబర్ బి .రేణుక. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సారాశి సంతోష , బొందుగుల నవిత, ఎరుకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలకిషన్ గుప్తాను పరామర్శించిన ప్రతాప్ రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములగట్ తాజా మాజీ ఉపసర్పంచ్ బాలకిషన్ గుప్త ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు విషయం తెలుసుకున్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి గురువారం వేముల గట్ తాజా మాజీ ఉప సర్పంచ్ బాలకిషన్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి యోగక్షేమాలని తెలుసుకున్నారు, ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు వారితో పాటు కొమ్ము నరేష్ యాదవ్,చారి, మహేష్ తదితరులు ఉన్నారు.

## పహాల్గంలో ఉగ్ర దాడిలో అమరులకు

**జర్నలిస్టుల కొవ్వొత్తుల నివాళుల ప్రదర్శన**

**భువనగిరి టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 24 :** కాశ్మీర్లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజె ( ఐజెయు) ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షులు యంబ నరసింహ పట్టణ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మరికొండ మల్లేష్ పట్టణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పాములపర్తి లక్ష్మీనారాయణ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టులు చెన్నయ్య, జోగు సతీష్, కందుల శ్రీనివాస్, కూరెళ్ల మల్లేష్, ఎండి రఫిక్, గడసందుల నాగరాజు, జి శ్రీధర్, దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల సురేష్ గౌడ్, కోనేటి చంద్రమౌళి, ఎండి జాకీర్, బండారు జగదీశ్వర్, తదితరులు పాల్గున్నారు.

## జమ్ము కాశ్మీర్ ఉగ్రవాదం దాడి అత్యంత హేయమైన చర్య

**ఆల్ ఇండియా ముస్లిం సోదరుల మద్దతు**



**ముధోల్ ఏప్రిల్24:(తెలంగాణ సేన న్యూస్) :** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో టూ రిస్ట్ లపై జరిగిన ఉగ్రవాద దాడి అ త్యంత హేయమైనా చర్య అని ఆల్ ఇండియా ముస్లిం పర్సలా సభ్యులు అన్నారు.గురువారం మండల కేంద్ర మైన ముధోల్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. దేశ సమగ్రత ను విచ్ఛిన్నం చేసేందుకు కొంతమంది విచ్ఛిన్నకారులు,ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశమంతా ఒకటై ఉగ్రవాద ని కుకటివేళ్ళతో పేక లించల్లన్నారు.అమాయక పౌరులు, ముఖ్యంగా పర్యటకులపై దాడి చేయ డం క్షమించదరని నేరమ్మన్నారు. దీంతో ఉగ్రవాదం చర్య పై తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ముస్లిం పర్స్ ల సభ్యులు ఎజాజ్, కవి,ముఫ్తి,ఇమ్రాన్ ఖాన్ తో పాటు తదితరులు ఉన్నారు.

## గజ్వేల్ లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి గురువారం ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు మహా ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని పాడిపంటలతో ఈ ప్రాంతం సస్య శ్యామలంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి - జడ్జి ప్రియాంక

**శిరీష రెడ్డి బ్యూటీ పార్లర్ ప్రారంభించిన జడ్జి ప్రియాంక**



**తెలంగాణ సేన న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, పురుషులకు దీటుగా మహిళలు వ్యాపారంలో ముందడుగ వేయాలని గజ్వేల్ జడ్జ్ ప్రియాంక అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పిడిచెడ్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శిరీష రెడ్డి బ్యూటీ పార్లర్ గజ్వేల్ ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,నూతనంగా ఏర్పాటు చేసిన శిరీష రెడ్డి బ్యూటీ పార్లర్ యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ,వినియోగ దారుల మన్నన పొందే విధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తూ మంచి గుర్తింపు పొందాలని అన్నారు,ఈ సందర్భంగా బ్యూటీ పార్లర్ యజమాని శిరీషరెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలతో, అనుభవజ్ఞులైన బ్యూటీషియన్స్ తో బ్యూటీ పార్లర్ నిర్వహించడం జరుగుతుందని, హైదరాబాద్ లో ఉండే బ్యూటీ పార్లర్లకు దీటుగా గజ్వేల్ లో నూతనంగా ప్రారంభించిన ఎస్ ఆర్ బ్యూటీ పార్లర్, నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిసర ప్రాంత ప్రజల వినియోగించుకోవాలని కోరారు.

## ఆసుపత్రిలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి



**ముధోల్:ఏప్రిల్ 24:తెలంగాణ సేన న్యూస్ :** ఆసుపత్రిలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ అన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేపట్టారు. ఈ పనులను ఆయన పరిశీలించారు. చెత్తా చెదారంతో పాటు మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ వేయాలన్నారు. మురుగునీరు నిల్వ ఉన్న చోట్ల దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆర్టీసీని నిండా ముంచిన మాజీ సీఎం కేసీఆర్.. ఆర్టీసీ కార్మికుల ఉసురు తలగకపోదు: టీఎంయూ రాష్ట్ర అధ్యక్షులు ఏ ఆర్ రెడ్డి



**నిర్మల్ టౌన్ :ఏప్రిల్ 24'తెలంగాణ సేన న్యూస్ :** కెసిఆర్ అధికారంలో ఉండగాపది సం!!రాలు ఆర్టీసీ కార్మికుల శ్రమను దోచుకొని పనిబారంతో ఆర్టీసీ కార్మికుల ఆత్మ అత్యాలకు గురిచేసి యూనియన్ నాయకులకు నోరెత్తకుండా చేసిన గులాబీ పార్టీ టి ఆర్ ఎస్ పార్టీని క్షమించే ప్రసక్తే లేదని అని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.అర్.రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సమ్మె చేస్తే ఉద్యోగాలు పోతాయని బెదిరించి 33 మంది కార్మికుల ఆత్మ అత్యలకు కారకుడయ్యాడని 2017,2021 ఈ రెండు పి.ఆర్.సి.లు గత ప్రభుత్వమే ఇవ్వాలి.అది ఇవ్వలేక మొసలి కన్నీరు కారుస్తూ చలో వరంగల్ కు రావాలని మబ్య పెడుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.అప్పుడే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసాము గవర్నర్ సహకరించడం లేదని కార్మికులను రెచ్చగొట్టి రాజభవన్ ను ముట్టడించేటట్టు చేసింది టి. ఆర్.ఎస్ ప్రభుత్వమే అని తెలియచేసారు.విలీనం చేసినవాడు అపైంటెంట్ డే ఎందుకు ప్రకటించలేదని ఎద్దెవ చేశారు.కే.సి.ఆర్.కే.టి. ఆర్.హరీష్ రావ్,కవిత ఈ నలుగురు ఆర్టీసీ కార్మిక దృహులే గులాబీల దొంగలే.టి ఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి టి అర్ ఎస్ సభకు రావాలని తప్పుడు ప్రకటన ఇప్పించారని ఆ ప్రకటన ఆయన చేయలేదని రాష్ట్రములొ ఉన్న ఎ డిపో కార్మికులు ఈ ప్రకటన నమ్మవద్దని ఎవరు ఆ సభకు వెళ్ళవద్దని టి.ఎమ్.యు.ఏ రాజకీయ పార్టీకి అనుబంధ యూనియన్ కాదని ఏ ఆర్ రెడ్డి ప్రకటించారు.ఆర్టీసీ కార్మికులు వదంతులు నమ్మవద్దని మే 7 న తలపెట్టిన సమ్మెకు యూనియన్లకు అతీతంగా సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## చిన్న గూడూరు మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్రూం ఇల్లో ధర్నా చేసిన ఇండ్ల కోసం డబ్బులు చెల్లించిన వారు

**ప్రభుత్వం ఆధీనంలోనే ఉన్నాయి చిన్నగుడూరు ఎమ్మార్వో**



**మహబుబాబాద్ రూరల్ తెలంగాణ సేన ఎప్రిల్ :** చిన్నగూడూరు మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇండ్లు కావాలని డబ్బులు చెల్లించనవారు.డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లలో ధర్నా చేయడం జరుగింది డబ్బులు చెల్లించిన వ్యక్తులు మేము ఒక్కొక్క ఇంటికి 1,80,000 ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వంలోని లబ్ధిదారలు ఆవేదన మా ఇల్లు మాకే ఇవ్వాలని డబ్బులు చెల్లించామని లబ్ధిదారులు మీయమే అని డబల్ బెడ్ రూములు నిర్మించిన ఇండ్లలో ధర్నా చేయడం జరిగింది స్థానిక చిన్నగుడురు మండల ఎమ్మార్వో ని విచారించగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇదంతా కోర్టులో విచారణ జరుగుతుంది పూర్తిగా ఎవరికీ కేటాయించాలో కోర్టు లో విచారణ జరిపకా పూర్తిస్థాయిలో కేటాయించడం జరుగుతుందని అప్పటివరకు ఎవరికీ కేటాయించడం లేదని ఇవన్నీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయని చెప్పడం జరిగింది మాట్లాడడం.

## నేడు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పి ఓ వై ఎన్ సి ఎ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్**



**హైద్రాబాద్ ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 24 :** శుక్రవారం రోజున పవర్ అఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ అసోసియేషన్ "సభ్యత్వ నమోదు "కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ గురువారం రోజునా మీడియాకు విడుదల చెసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు జర్నలిస్ట్ సోదరులు,సోదరి మణులు వచ్చేటప్పుడు మీ యొక్క ఆధార్ కార్డు, మీ ఛానల్ ఐడి కార్డు, ఒక పాస్ ఫోటో, మీ ఛానల్ లోగో మైక్ తీసుకోని ఉప్పల్ రింగ్ రోడ్డు లోని "ప్రధాన కార్యాలయం సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ భవన్ "వద్దకు శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు రావాలని తెలియపరుస్తూ అదే విధంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా అధ్యక్ష పదవులతో పాటు అన్ని కార్యవర్గ కమిటీలను వెయ్యటం జరుగుతుంది అని టైగర్ పురం సంతోష్ కుమార్ తెలిపారు.కాంటాక్ట్ సెల్ నే :9492736064,9640088223.


## ఆదివాసీలపై పోలీసులు మిలటరీ బలగాల దాడులను ఆపాలి

**ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ,వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిరసన**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 24 :** ఆదివాసీలపై పోలీసులు మిలటరీ బలగాల దాడులను ఆపాలని వామపక్ష పార్టీలు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. గురువారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నల్లటి వస్త్రంతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దండకారణ్యంలో ఆదివాసీలపై పోలీసులు మిలటరీ బలగాల కాల్పులు ఆపి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక నాయకుడు బట్టు రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు బట్టుపల్లి అనురాధ, కొండమడుగు నరసింహ, దాసరి పందు మాయ కృష్ణ, సిపిఐ నాయకులు ఏషాల అశోక్, ఇమ్రాన్, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానని గాయానికి మందు




వినాశనం, విస్ఫోటనం మధ్య చిక్కుకున్నది మానవ జీవితం. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా చిక్కుకున్నామని ఒక్కసారి మనల్ని మనం ప్రశ్నించుకుంటే.. మనుషులకు మధ్య దూరం ఎలా పెరిగిందో సులభంగా అర్థమవుతుంది. మనిషి మూర?త్వ ఆలోచనలే ఇందుకు కారణం. దీనివల్ల ఈ ఆధునిక కాలంలో కూడా కొన్ని సమూహాలు ఇంకా నలిగిపోతూనే ఉన్నాయి. అలాంటి వారి గాయాలకు పసునూరి కథలు మందు రాస్తాయనడంలో సందేహం లేదు. పసునూరి రచనల్లో శ్రమైక జీవన సౌందర్యం ఉన్నది. కథల్లో జీవం ఉన్నది కాబట్టే అతని రచనలు అంత చిక్కగ ఉంటాయి. శ్రమజీవుల నుంచి పుట్టిన ప్రతీ వాక్యం సజీవంగా ఉంటుంది. కొన్నేండ్ల పాటు కాదు, కొన్ని తరాలనే శాసిస్తుంది. అట్లా పసునూరి రచించిన 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలోని కథలు ఆధునిక దళితుల గోసలను కండ్ల ముందుంచుతాయి. 2జీ నుంచి 5జీకి వచ్చినా మారిందేమీ లేదు. జనరేషన్ మారిందే తప్పా.. మనిషిలో ఇసుమంత కూడా మార్పు రాలేదు. ఇక్కడ కులోన్మాదం అనే మాయరోగం కరోనా కంటే వేగంగా విస్తరిస్తోందనే చేదునిజాన్ని చాటుతున్నాయి 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలోని కథలు. పాదం కింద ఒక నినాదం మొలుస్తుందనేది అక్షర సత్యం. ఊరు కాని ఊరు. దేశం కాని దేశం దాటి మనుషులను ముక్కలుగా చేస్తుంది. మనిషికి మనిషికి మధ్య దూరాన్ని పెంచుతోంది. ప్రయోగశాలలు, వైద్యాలయాల్లో కూడా అంటరానితనం ఇంకా అలానే ఉందనడంలో సందేహం లేదు. అద్దె గర్భం ద్వారా పుట్టే బిడ్డను కూడా కులమతాలతో వేరు చేస్తున్నారు ఈ కులోన్మాదులు. అమ్మతనాన్ని సైతం మైక్రోస్కోప్‌తో పరీక్షించే తరహాలో ఉంది నేటి సమాజం. తన కులానికి చెందినవారి ద్వారానే దాన్ని కొనేందుకు ప్రయత్నిస్తుంది కులోన్మాదం. కడుపుకే కనులుంటే కడుపు కోత అనుభవించేదా? అని ప్రశ్నించేదే ఇందులోని 'కండీషన్స్ అప్లయ్' కథ. ఊరిలో అంబేద్కర్ విగ్రహం పెట్టనివ్వకుండా దొర కుట్ర చేస్తే బహుజనులు తిప్పికొట్టిన ఒక ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది 'ధమ్కీ' కథ. ఆకలిని తట్టుకోలేక ఆకులు తిన్న లింగడిని ఆదుకోవాల్సింది పోయి, అతని ఆకలిని దైవత్వంతో పోల్చడం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. ఇలాంటి సంఘటనను చూపించిందే 'లీఫ్ మ్యాన్' కథ. పల్లె నుంచి పట్నం దాకా, పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు కులోన్మాద విషం ఎంతలా విస్తరించిందో 'ప్యూర్లీ నాన్ వెజిటేరియన్' కథ వివరిస్తుంది. కట్టుకథలు, అసత్య ప్రచారాలతో మతకల్లోలాలు జరుగుతాయని చెప్పేదే 'వాట్సప్ స్టేటస్' కథ. ఇట్లా 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలో మొత్తం 19 కథలున్నాయి. మొదటి కథ 'లీఫ్ మ్యాన్' కాగా, ఆఖరిది 'వెంటాడే పాట'. నిన్ను నువ్వు నిరూపించడానికి సాహసిస్తే, నువ్విక ఒంటరిగా మిగలవంటూ ధైర్యాన్నిస్తాయని చెప్తుందీ పుస్తకం.

# ఇది కదా ఐలమ్మ ఆశయం!



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావడంతో ఇటీవల ఘనంగా విజయోత్సవాలు జరుపుకొన్నది. అధికారంలోకి రాగానే చే(ఆరు) గ్యారెంటీల అమలుపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్ వాటిలో ఒక్కటి, రెండు మాత్రమే, అవి కూడా అరకొరగా అమలుచేసింది. దీంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పాలకులం కాదు, సేవకులమని కాంగ్రెస్ నాయకులు మొదటినుంచీ చెప్తున్నారు. తమది ప్రజా పాలన అని చెప్తూ ప్రజాదర్బార్‌లు కూడా నిర్వహించారు. ఇది ప్రజాపాలనకు నిదర్శనమని వందిమాగధులు వంత పాడుతున్నారు. ముఖ్యమంత్రి కూడా ప్రజల్లో కాంగ్రెస్‌ప్రాబల్యం తగ్గకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నా రు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం న్యూయార్క్ వలె మారబో తున్నదని ప్రకటించారు. అంతేకాదు, మన దేశంలోని రాష్ట్రాలతో కాదు, ఇతర దేశాలతో తాము పోటీ పడుతున్నామని కూడా సెలవిచ్చారు. గత ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ల ద్వారా 55 వేల ఉద్యోగాలు భర్తీచేసి అపాయింట్‌మెంట్ ఆర్డర్లకు ఎల్బీ స్టేడియాన్ని అడ్డాగా మార్చారు. అయితే, మాటలు చెప్పడం సులువే, అమలు, ఆచరణే కష్టం. చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ఆమె మనమరాలును నియమిస్తున్నామని సీఎం ప్రకటించారు. ప్రతిష్ఠాత్మక కోఠి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరు పెట్టడం ఆమెకు నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు ఇది కొంతవరకు ఊరటే. దొరల గడీలను బద్దలుకొట్టి, పెత్తం దారీతనానికి పాడె కట్టిన ధీరవనిత ఐలమ్మ. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆమె పోరాడారు. భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యంతో పోరు సలిపారు. ఐలమ్మకు కావాల్సింది పేరు కాదు, వట్టి హామీలు, మాటల గారడీతో ఈ వర్గాలను మభ్యపెట్టడం అసలు కానే కాదు, ఆయా వర్గాలకు భూములు పంచి, జీవనోపాధి కల్పించి వారి సామాజిక హోదాను పెంచడమే ఐలమ్మ సంకల్పం. అయితే, ఈ వర్గాల బలహీనతలను సొమ్ము చేసుకొని అసలైన అధికారాన్ని భూస్వాములైన పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారు. భూమిని పునఃపంపిణీ చేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించవచ్చు. తద్వారా భూ యాజమాన్యంలో ఉండే అసమానతలను రూపుమాపవచ్చు. అందుకే, 'ఒట్టి మాటలు కట్టిపెట్టవోయి గట్టిమేలు తలపెట్టవోయి' అన్న గురజాడ మాటల సాధన చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. అదే ఆమె ఆశయం కూడా. 1948 సెప్టెంబర్‌లో భారత్‌లో తెలంగాణ విలీనమైనప్పటికీ, ఎస్టేట్ల చట్టం రద్దయినప్పటికీ, 1973లో అప్పటి కాంగ్రెస్ సర్కార్ భూ పంపిణీ చట్టాన్ని తీసుకువచ్చి, 1975లో ఆ చట్టాన్ని అమలుచేసింది. ఈ రెండేండ్లలో భూస్వాములందరూ తమ భూములను బినామీ పేర్లపై మార్చుకున్నారు. తద్వారా చట్టాల పరిధిలోకి భూములు రాకుండా తప్పించుకున్నారు. దీనికి అప్పటి అధికార, ఉద్యోగ యంత్రాంగం తోడ్పడింది. ప్రస్తుతం పట్టణ భూ పంపిణీ చట్టాలను పూర్తిగా రద్దుచేశారు. దీంతో కొంతమంది భూస్వాములు వందల ఎకరాలను ఆక్రమించి ఫ్యాక్టరీలు, ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకొని భూమిని అట్టిపెట్టుకున్నారు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ఇది పాతకాలం నాటి జమిందారీ వ్యవస్థను తలపిస్తుంది. ధరల నిర్ణయంతో పాటు, భూముల కేంద్రీకరణ అంశం ఈ కార్పొరేటీకరణలో ప్రధానంగా ముందుకువచ్చింది. దీన్ని సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు కూడా తీసుకువచ్చాయి. తెలంగాణలో ఎస్సీలు సుమారు 14.28 శాతం మంది ఉన్నారు. బీసీలు 40 శాతానికి పైగా ఉన్నారు. ఇతర బలహీనవర్గాలు 20 శాతం వరకు ఉండవచ్చు. మొత్తంగా ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల జనాభా 75 శాతం వరకు ఉంటుంది. కానీ, వీరిలో 29.97 శాతం మంది చేతుల్లో అసలు భూమే లేదు. అయితే, మిగిలిన 45 శాతం మంది చేతుల్లో 30 శాతం సేద్యపు భూమి మాత్ర మే ఉన్నది. మిగిలిన 70 శాతం సేద్యపు భూమి 25 శాత మే ఉన్న భూస్వాముల చేతుల్లో ఉన్నదని సెస్సు ఒక అధ్యయనంలో వెల్లడించింది. ఇది భూస్వామ్య వ్యవస్థను పరిరక్షించడమే. ప్రపంచంతో పోటీ పడాలంటే దక్షిణ కొరియాలో మాదిరిగా భూ గరిష్ఠ పరిమితిని ఏడున్నర ఎకరాలుగా నిర్ణయించాలి. చైనా వలె 17 రోజుల్లో భూ పంపిణీ చట్టాలను అమలుచేయండి. మన దేశంలో పంచిన మొత్తం భూమిలో ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే 20 శాతం పంచా రు. మన రాష్ట్రంలో వామపక్ష సిద్ధాంతాలకు కాలం చెల్లకుండా ఉండాలంటే భూ పంపిణీపై పోరాటం చేయాలి. అదే చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. భూ పంపిణీ చేసి సామాజిక తెలంగాణ తేవాలి. అప్పుడే ఐలమ్మ ఆశయం నెరవేరుతుంది.

# వారంపాటు అసెంబ్లీ శీతాకాల సమావేశాలు?

అసెంబ్లీ శీతాకాల సమావేశాలను వారం రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఈ నెల 9న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటికీ, సోమవారం వరకు వాయిదా పడిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం సమావేశాలు పునఃప్రారంభమైన తర్వాత తొలుత సభ్యుల మౌఖిక ప్రశ్నోత్తరాలు నిర్వహించనున్నారు. అనంతరం బీఏసీ (బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశం కానున్నది. సభను ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలి? వంటి అంశాలపై బీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సభ సమావేశాలను వారంపాటు నిర్వహించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు సమాచారం. పంచాయతీరాజ్, మున్సిపల్ వ్యవహారాలు సహా పలు శాఖల బిల్లులు సభకు వచ్చే అవకాశాలున్నట్టు తెలిసింది. కాగా, గత సోమవారం సమావేశాల ప్రారంభం రోజే తెలంగాణతల్లి నూతన విగ్రహం, రూపురేఖలు వంటి అంశాలపై సభలో చర్చించారు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులను ఉభయసభల్లోకి ఉద్దేశపూర్వకంగానే రాకుండా చేసి, ప్రభుత్వం చర్చ పెట్టిందనే విమర్శలు వినిపించాయి. తెలంగాణ ప్రజలు ఆరాధించిన తల్లిని కాదని, అభయహస్తం తల్లిని ఉద్దేశపూర్వకంగా రుద్దాలనే కుట్రను ప్రభుత్వం చేసిందని, ఆ బండారం అంతా తాము బయటపెడతామనే భయంతోనే తమను ముందస్తుగానే సభకు రాకుండా అరెస్టు చేయించిందని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలపై సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ నెలకొన్నది.



## నేడు క్యాబినెట్ భేటీ

రాష్ట్ర మంత్రివర్గం సోమవారం భేటీ కానున్నది. శాసనసభ ప్రాంగణంలోని అసెంబ్లీ కమిటీ హాల్-1లో మధ్యాహ్నం రెండు గంటలకు క్యాబినెట్ సమావేశం కానున్నది. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న పలు బిల్లులపై క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదించనున్నారు.

# మనసూ.. మస్తిష్కాలను మేలొక్కల్పే కథ



మనిషి మాటలు నేర్చినప్పుడే కథ పుట్టింది. అక్షరాలతో పెరిగింది. అమ్మ చెప్పింది కథ. ఊహాశక్తికి రెక్కలు తొడిగింది కథ. బతుకుకు అద్దం పట్టింది కథ. ఇంతకూ కథాక్రమం బెట్టిదనిన.. సాహిత్యాన్ని కాలం, రచనా విధానాల ఆధారంగా చూసినప్పుడు అది ప్రాచీన, ఆధునిక సాహిత్యంగా విభజించబడుతుంది. కథా సాహిత్యంపై పూర్తి అవగాహన లేనివారు కథను ఆధునిక సాహిత్యంగానే పరిగణిస్తారు. అలా కథా పరిధిని, సాహిత్యంలో దాని స్థాయిని సరిగా అర్థం చేసుకోలేకపోతున్నారు. ఒక అంశం/ విషయం గురించి వివరించాలంటే దానిగురించి కొంత తెలిస్తే సరిపోతుంది. కానీ, ఒక అంశాన్ని విమర్శించాలంటే మాత్రం దాని పుట్టుక, పరిధి, విస్తృతి గురించి క్షుణ్ణంగా తెలుసుకోగలగాలి. అప్పుడే ఆ విమర్శకు విలువ ఉంటుంది. కథ గురించి పూర్తి అవగాహన రావాలంటే మొదట దాని పుట్టుక గురించి తెలుసుకోవాలి. అందరూ అనుకుంటున్నట్టుగా కథ అనేది ఆధునిక సాహిత్యం కాలంలో పుట్టిన పసిపాప కాదు. సాహిత్యం ఊపిరి పోసుకోవటానికి ముందే పుట్టి, ప్రపంచాన్ని, ప్రజల మనో సామ్రాజ్యాన్ని పాలించిన నిత్యనూతన అమర చక్రవర్తి. కథ గురించిన మొదటి ప్రస్తావన మనకు అగ్ని పురాణంలో కనపడుతుంది. అందులో సహజమనిపించే అసహజమే కథ అని వర్ణించబడింది. దీన్నిబట్టి చూస్తే కథ అనేది లిఖిత పురాణేతిహాస సాహిత్యం కంటే ప్రాచీనమైనదని తెలుస్తుంది. అంతేకాకుండా అందులో కథను ఏడు రకాలుగా వర్గీకరించారు. అవి కథ, ఆఖ్యాయిక, పరికథ, ఖండ కథ, ఉప కథ మొదలైనవి. ఇందులో ఆఖ్యాయిక వాస్తవిక ఇతివృత్తం గలది అని, కథ అంటే కల్పిత ఇతివృత్తం కలది అని వర్ణించబడింది. అక్షరయుత భాష సైతం నేర్వకమునుపే భావప్రసారమే సాధనంగా ఉండే కాలంలో మానవుడు తనలోని కళాత్మకతను వ్యక్తీకరించడానికి ఎన్నుకున్న సాధనమే కథ. తను చూసిన విడివిడి పూసల వంటి సన్నివేశాలు, సంఘటనలకు తనలోని ఊహాశక్తి సూత్రాన్ని జోడించి దాన్ని ఒక మంచి హృదయాకర్షణీయమైన రూపంగా సృష్టించగలిగాడు. ఆ ఊహాశక్తి కథుకుడి ఆలోచనలకు సంతృప్తి ఇచ్చినప్పటికీ, ఎక్కువ కాలం శ్రోతల మనసును ఆకట్టుకోలేకపోయింది. అందువల్ల అతడు కథను మరింత రసవత్తరంగా తీర్చిదిద్దేందుకు అందులో సందర్భోచితంగా అందమైన, మనసును ఆకట్టుకునే అల్లికలను, వర్ణనలను మిళితం చేయసాగాడు. అలా కథకు రూపం ఇచ్చే అల్లికలు 'రచయిత మెదడుకు సానపడుతూ, శ్రోత మనసును మరింతగా ఆకట్టుకోసాగాయి'. కథకు ప్రాణం పోసే వర్ణనలు 'రచయిత మనసులోని అనుభూతులకు ఒక సజీవ రూపాన్ని కల్పిస్తే, శ్రోతను ఊహా లోకంలోకి ఎత్తుకెళ్లి, మధుర జ్ఞాపకాలను అందించసాగాయి.' అంతేకాక కథ ప్రసరణ ముఖ్యంగా ఆశు రూపంలోనే సాగుతుంది. అలా కథ సారాంశాన్ని గుర్తుంచుకొని, తమదైన ఊహల్ని, అనుభూతులను, తమలోని చిలిపి ప్రణయ భావాలను కొత్తగా జత చేస్తూ, దానిని నిరంతరం సరికొత్తగా ముస్తాబు చేస్తుంటారు. అందుకే కథ అనేది 'మనసు (అనుభూతులు) %-% మెదడు (ఆలోచనలు)ల మేలిమలుపుగా' అభివర్ణించబడుతుంది. మొదట్లో వచనం రూపేణా మాత్రమే ప్రసరణ జరిగిన కథ తదనంతర కాలంలో క్రమబద్ధమైన పదవిరుపుల చేత లయను పొంది, మధురమైన గాత్రరూపేణా పాటలుగా తన ఉనికిని మెరుగుపరుచుకుంది. అలా కథ జనాకర్షణకు అవసరమైన మార్పులను అందిపుచ్చుకుంటూ, తన అస్తిత్వాన్ని పదిలపరుచుకున్నది. ఇదంతా అక్షర రూపం పొందని భాషా ప్రయోగం కంటే ముందే జరిగింది. అంటే కథ అనేది లిఖిత సాహిత్యం కంటే ప్రాచీనమైనది, సంఘ మానవుని తొలి కళాభివ్యక్తి రూపంగానూ ప్రసిద్ధమైనది. కథ అంటే వర్ణనలు, కథనం కూర్చటమే కాదు, కాలాతీతంగా మనసులను హత్తుకోగలిగి ఉండాలి. బృహత్కథ, చందమామ, పేదరాశి పెద్దమ్మ, భట్టి విక్రమార్క కథలే అందుకు ఉదాహరణ. నిర్మాణాత్మకత దృష్ట్యా మరికొన్ని కథలు కథకు నిదర్శనంగా గుర్తుండిపోతాయి. అందులో తొలి వరసలో నిలువదగినది బృహత్కథ. తెలుగువాడైన గుణాఢ్యుడు రాసిన బృహత్కథ ప్రపంచ కథా సాహిత్యానికే నడకలు నేర్పిన సూత్రప్రాయ ఉద్గ్రంథం. లిఖిత అక్షర జ్ఞానం పొందిన తర్వాత పురాణేతిహాసాలు కావ్యాదులు వెలువడ్డాయి. పురాణేతిహాసాలలో దైవత్వ అంశాలు, ఆముష్మిక జీవితాంశాలు ప్రధాన ఇతివృత్తాలుగా, కారణజన్ములు, చక్రవర్తుల జీవితాలు, ప్రణయ తత్వాలు ఇతివృత్తాలుగా కావ్యాదులు వెలువడ్డాయి. అంతేకాక ఈ సాహిత్యం జఠిల గ్రాంథిక భాషలో ఉండటం, సామాన్యుల ప్రజల జీవితాలను స్పృశించకపోవడం వల్ల ఇవి సామాన్య జన బాహుళ్యంపై అంతగా ప్రభావం చూపలేకపోయాయి. దాంతో సామాన్యుల జీవితాలను, వారి సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, లిఖిత సాహిత్య జ్ఞానాన్ని సామాన్యులకు పరిచయం చేయడానికి సాహిత్యకారులకు కనపడిన ఒకే ఒక్క మార్గం కథ. అలా మొదటగా కథలు కావ్య ప్రక్రియలో ప్రవేశించి, కథా కావ్యాలుగా పరిణతి చెందాయి. ఆ పరంపరలో తొలిసారి కేతన దశ కుమార చరిత్ర అనే కావ్యంను కథా రూపేణా అనువదించారు. కథలను కావ్యాలలో ప్రవేశపెట్టి కథా కావ్యాలుగా మార్చే క్రమంలో ఒక పెద్ద సవాలు ఎదురైంది. అదే అటు లిఖిత సాహిత్యకారులను, ఇటు నిరక్షరాస్యులను ఆకట్టుకోవాల్సి రావటం. అందుకోసం రచనా ప్రకారం అందులో సాహిత్య నియమాలను జొప్పించి అటు శిష్ట సాహిత్యవేత్తలను, ఇతివృత్తంలో సామా న్య జీవన విధానాలను, వారి సంస్కృతి సంప్రదాయాలను మిళితం చేస్తూ, ఇటు జానపదులను మెప్పించటంలో కథా కావ్యాలు మరింత సఫలమయ్యాయనే చెప్పవచ్చు. అందుకు జక్కన రాసిన విక్రమార్క చరిత్రను సజీవసాక్షంగా చూపించవచ్చు. విక్రమార్కుడి జీవితాన్ని అద్భుతమైన వర్ణనలతో వివరిస్తూనే, అతడి సాహస గాథలను, అద్భుతమైన మానవాతీత శక్తులను సామాన్య జీవన విధానం, సంస్కృతులతో సందర్భోచితంగా ముడిపెడుతూ ఎంత గొప్ప కథాకావ్యంగా తీర్చిదిద్దారంటే ఎన్ని శతాబ్దాలు గడిచినప్పటికీ విక్రమార్కుని పేరు తెలియనివారు ఉండరనటం అతిశయోక్తి కాదు అనేంతలా. అలా ప్రజాదరణ కోసం, తమ అస్తిత్వాన్ని పదిలపరుచుకోవడం కోసం అనేక ప్రక్రియలు, రచనలు కథారూపంలోకి మార్చబడినాయి. ఉదాహరణకు రాజశేఖరుడి విద్ధసాల భంజిక అనే నాటకం తర్వాతి కాలంలో మంచన కేయూరబాహు చరిత్రగా, భాగవత పురాణం జన వ్యవహారంలో హరికథలుగా మారడమే. తొలినాళ్లలో పురాణేతిహాస కావ్య ప్రబంధాల వలనే కథలో కూడా కొన్ని రసాలు నిబద్ధం చేయబడ్డాయి. అవి ఆది- భయానక, మధ్య-కరుణ, అంత్యంలో అద్భుతం. కానీ, జానపదులు వీటితో పాటు మరో రసం కూడా కథలో చేర్చుకున్నారు. అదే వీర రసం. ఒక రకంగా చెప్పాలంటే అదే వారి కథల్లో ప్రధానాంశం. సమాజంలో ఉన్న అన్యాయాన్ని ఎదిరించినవారిని, మంచి కోసం, సమాజం కోసం, జన్మభూమి కోసం ప్రాణాలు సైతం లెక్కచేయక పోరాడిన వీరులను దేవుళ్లుగా అభివర్ణిస్తూ, వారి సాహసాలను, పోరాటాలను, పూర్తి జీవితాన్ని ఒక కథగా కూర్చుతూ, భవిష్యత్తు తరాలకు ఉగ్గు పాలతో నేర్పిస్తారు. అవే వీరగాథలు. ఉదాహరణకు పండుగ సాయన్న మియ్యాసాబ్ కథలు. వీరు ఆ వీరుల త్యాగాలను, స్ఫూర్తిని మరుగున పడకుండా, వారు చూపిన ధైర్య సాహసాలను భావితరాలు అలవర్చుకోవాలని వాటిని గానం కట్టి పాటలుగా పాడుతారు, అవే వీరగాథ గేయాలు. తర్వాత వాటిని ప్రదర్శన రూపాలుగా మలిచి, రంగస్థలంపై కూడా ప్రదర్శించసాగారు. ఆ వీరగాథ ప్రదర్శన కళారూపమే బుర్రకథ. ప్రాచీనకాలంలో వర్ణన ప్రధానంగా సాగిన సాహిత్యం తర్వాతికాలంలో భావ ప్రధానంగా పరిణామం చెందింది. అలాగే వర్ణన ప్రధానంగా ఉన్న కథ కూడా నవల రూపేణా విషయ ప్రధానంగా మారి, కథానికగా పరిణతి చెందింది. నాటి అద్భుత, వీర సమన్వయ గర్భిత కాలం నుంచి నేటి విషయ వ్యక్తీకరణ కాలం వరకు కథ భౌతిక రూపంలో ఎన్ని మార్పులు వచ్చినప్పటికీ రచన, కూర్పు, వ్యక్తీకరణ, పాఠక ఆకర్షణ మొదలైన అంశాల సఫలత అనేది మనసు (అనుభూతులు)- మెదడు (ఆలోచనలు)లతో పెనవేసుకున్న అవినాభావ సంబంధాన్ని మాత్రం అవిరళంగా కొనసాగిస్తూనే ఉన్నది.

## ఎన్ ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో శ్రీవారి చలివేంద్రం ప్రారంభోత్సవం"జలం జీవం" - నీరే జీవకోటికి ఆధారం.... బేరి రామచందర్ యాదవ్



**తెలంగాణ సేన న్యూస్ గురువారం (24) :** శేరిలింగంపల్లి బాపూనగర్ ఎన్.ఎన్.రెడ్డి టెక్స్టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీవారి చలివేంద్రం కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ చలివేంద్ర ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గారు మరియు ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోపరేటర్ కుశల్ సింహారెడ్డి గారు వారి స్టాంప్ మౌలానా గారు నర్సింగ్ రావు గారు మరియు నేతాజీ నగర్ కాలనీవాసులు కె నరసింహ యాదవ్ గారు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ గారు సూర్య చంద్ర రెడ్డి గారు మరియు ఎక్సైడ్ బ్యాటరీ సర్వర్ గారు కపిల్ చిట్ఫండ్ గ్రూప్ ఆఫ్ మేనేజర్స్ యాదవ్ రెడ్డి గారు మొర్రి సత్తయ్య, అశోక్, రమేష్, దేవేందర్, కృష్ణ, ఓంకార్, రాఘవేందర్, రాజ్ కుమార్, కిషన్, కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రాణకోటికి నీరే ఆధారం నీరు లేనిదే జీవం లేదు.మంటల మండుతున్న ఎండల్.

## 15 వ వార్డులో కుక్కల ఏరివేత కార్యక్రమం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రమేష్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో ఆయన చర్యలు చేపడుతూ గురువారం కుక్కల ఏరువేత కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, వార్డు నాయకులు నారాయణ గౌడ్, వనం భాస్కర్, ఎల్లయ్య, యాదగిరి, బాబురావు,విఠల్ తదితరులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## బుస్స శ్రీనివాస్ ను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు బుస్సు శ్రీనివాస్ ను గురువారం ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ వేములవాడ వాసవి నిత్యాన్న సత్ర సంఘం అధ్యక్షుడిగా బుస్సు శ్రీనివాస్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నదాన సత్రం, నిర్వహణలో వారి పాత్ర అమోఘమైందని వ్యాపార,ఆధ్యాత్మిక, సేవా రంగంలో రాణిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న బుస్స శ్రీనివాస్ అభినందనీయుడు అని అన్నారు.


## నర్సంపేట తాసిల్దార్ రాజేష్ కి మెమోరాండం సమర్పించిన నేతలు

దళితరత్న కల్లే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట టౌ24/4/2025 గురువారం రోజున తాసిల్దార్ కార్యాలయం నర్సంపేట రాజేష్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం నేతలు మాట్లాడుతూ దళిత లిరత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షులు . అందె రవి మాదిగ డిపిడిపిఎసజాతీయ వ్యవస్థాపకలిఅధ్యక్షులు తడుగులవిజయ్ మాదిగ ఎంఎస్పీపార్టీ రాష్ట్ర నాయకులు డి బి. డి పిఎస్ "జిల్లా అధ్యక్షులు జలగం రమేష్ మాట్లాడుతూ "8 13 సర్వేనెంబర్ వరంగల్ రోడ్ నర్సంపేట టౌన్ అంబేద్కర్ నగర్ కరెంటు ఏర్పాటు చేయాలి ఇంటి.నెంబర్లు ఇవ్వాలి.రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలి.నీళ్ల సౌకర్యం కల్పించాలి.ప్రతి గుడిసె వాసుకి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తీకి అన్ని రకాలుగా పరిష్కరిస్తారని మెమోరాండంలోపేర్కొనడం జరిగింది ఏప్రిల్ 30న అంబేద్కర్ నగర్ గరీబ్ బస్తి ఐదవ మహా ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలని గుడిసె వాసులకు విజ్ఞప్తి చేస్తున్నాం .,యాకోబు బాబు సుధాకర్ రవళి లావణ్య కవిత శ్రీకాంత్ తదితరలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పోటెత్తిన అల



సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2023/24'లో రూ.5 వేల బహుమతి పొందిన కథ. నీలాకాశంలో ప్రకాశిస్తున్న చంద్రుడు.. తన వన్నెల వెన్నెలను ఆ ప్రదేశమంతా ఒలకబోస్తున్నాడు. ఆ వెన్నెల వెలుగులకు బిక్కబోయిన నక్షత్రాలు.. చంద్రుడితో పోటీపడలేక అతనికి దాసోహమన్నట్లుగా మిణుకు మిణుకుమంటున్నాయి. సముద్రతీరంలో కొందరు హాయిగా సేదతీరుతున్నారు. మరికొందరు యువతీయువకులు గుంపులు గుంపులుగా విహరిస్తున్నారు. కొంతమంది పిల్లలు ఇసుకలో ఆటలాడుతున్నారు. అక్కడే కొంచెం దూరంగా వెల్లకిలా పడుకుని ఉన్న ఏడుకొండలు మనసులో సంతోషం సముద్రపు అలల్లా ఎగసెగసి పడుతున్నది. సముద్రం మీదినుంచి రయ్యిమంటూ వీచే గాలికి అతని తలవెంట్రుకలు చిందరవందరగా అవుతున్నా.. ఇసుక రేణువులు ఎగిరొచ్చి మీదపడుతున్నా అతను పట్టించుకోలేదు. పుట్టి బుద్ధెరిగినప్పటినుంచీ అతనికి ఆట పాటలన్నీ ఆ సముద్రంతోనే! నురగలతో నాట్యం చేస్తున్న ప్రియనేస్తమైన సముద్రమంటే అతనికి తగని ఇష్టం. ఆ సముద్రం తర్వాత మళ్లీ అతనికి మరో ప్రియాతిప్రియమైన స్నేహితుడున్నాడు. అతనే ఓబులేసు. ప్రస్తుతం అతని మనసు సంతోషంతో ఉప్పొంగిపోవడానికి కారణం.. ఆ స్నేహితుని నుంచి ఫోన్ రావడమే. చిన్నతనంలో తనతో కలిసి పెరిగిన తన స్నేహితుడు ముంబయిలో ఉన్నాడని మాత్రమే అతనికి తెలుసు. ఎన్నో ఏళ్లుగా ఒక్కసారి కూడా కనిపించని ఓబులేసు.. తననెప్పుడో మరిచిపోయి ఉంటాడని అతను అనుకున్నాడు. అయితే.. 'అతని ఆలోచన అబద్ధం' అని రుజువు చేస్తూ ఒకరోజు అతనికో ఫోన్ వచ్చింది.

### అతను లిఫ్ట్ చేసి..

"హల్లో.. ఎవురూ?" అని అడిగాడు.
"ఎవరు మాట్లాడేది? ఏడుకొండలేనా?"
అవతల నుంచి ప్రశ్న వచ్చింది.

### "అవును! తమరెవురు?" అడిగాడతను..

కాస్త బెరుగ్గా.
"ఎవరేంట్రా.. నేను ఓబులేసుని. గుర్తుపట్టావా?" అన్నాడు అవతలి వ్యక్తి.
చిరపరిచితమైన ఆ గొంతు వినగానే అతనికి
ఒక్కక్షణం నోట మాట రాలేదు. మెల్లిగా గొంతు
పెగుల్చుకుని..
"ఎవురూ? ఓబులేసు గారేనా?" అనడిగాడు.

"ఒరే ఫూల్! 'గారు' ఏంట్రా? నేను నీ స్నేహితుణ్నిరా. నన్ను 'ఒరే ఓబులేసు' అని పిలవరా" అని వినిపించడంతో అతను ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

"నువ్వా.. నువ్వేనా? నేన్నీకు గుర్తున్నానా?" అనుమానంగా అడిగాడు.

"గుర్తుండటానికి నిన్నసలు మర్చిపోతే గదరా! నేను వచ్చే బేస్తవారం నిన్ను కలవడానికి మన ఊరికి వస్తున్నా. అందుకే ముందుగా చెప్తున్నా" అన్నాడు.

"అలగలాగే! నీకోసం ఎయిటింగ్ సేస్తుంటా!" అన్నాడు ఏడుకొండలు.

ఓబులేసు వస్తున్నాడన్న సంతోషంలో అతని కాలు ఒకచోట కుదురుగా నిలవలేదు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలు అతని మనసులో సుడులు తిరగసాగాయి.పక్కపక్క ఇళ్లలో పుట్టిన ఏడుకొండలు, ఓబులేసు మధ్య బాల్యంనుంచే విడదీయరాని బంధం ఏర్పడింది. చిన్నప్పుడు మామిడి తోపుల్లో కాయలు దొంగతనం చేసి పంచుకున్న దగ్గర్నుంచీ, సముద్రం ఒడ్డున ఇసుకలో ఆడుతూ పాడుతూ కబుర్లు చెప్పుకొన్న వారి స్నేహం సముద్రంకన్నా లోతైనది. ఒకరికోసం ఒకరు ప్రాణం ఇచ్చేంతగా గాఢ స్నేహం వారి మధ్య అల్లుకుంది. చిన్నతనంలోనే తమ కులవృత్తి అయిన చేపలు పట్టడం కూడా ఇద్దరూ కలిసే నేర్చుకున్నారు. పెద్దవాళ్లతో కలిసి ఇద్దరూ సముద్రంలోకి వేటకు వెళ్లేవారు. ఏ పనిచేసినా, ఎక్కడ చూసినా ఇద్దరూ కలిసే కనిపించేవాళ్లు. వాళ్ల వయసుతోపాటే వాళ్ల స్నేహం కూడా దినదిన ప్రవర్ధమానమైంది. పన్నెండేళ్ల వయసులో ఇద్దరూ సముద్రంలోకి వేటకు వెళ్లారు. వాళ్లు సొంతంగా వేటకు వెళ్లడం అదే మొదటిసారి. వారి తండ్రులు చెప్పిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇద్దరూ వేట పూర్తిచేసి తిరిగి రావడం.. గూడెం వాళ్లందరిలోనూ ఆనందాన్ని నింపింది. సముద్రం మీద వాళ్లు ఆడింది ఆటగా, పాడింది పాటగా చేపల వేట సాగేది. ఒకరోజు ఎప్పటిలాగే సముద్రంలోకి వెళ్లారు. అయితే ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే సముద్రం ఆరోజు భీకరరూపం దాల్చింది. అప్పటికే వాళ్లు తీరంనుంచి చాలాదూరం లోపలికి వెళ్లిపోయారు. ఒక్కసారిగా సముద్రం అల్లకల్లోలమైంది. వాళ్ల పడవ తలకిందులైంది. ఇద్దరూ నీళ్లలో చెరొకవైపు పడిపోయారు. ఇద్దరూ ఈదుతూ తమ పడవ దగ్గరికి చేరుకున్నారు. అయితే ఏడుకొండలు పడవ ఎక్కుతుండగా ఒక పెద్ద అల అతణ్ని మళ్లీ సముద్రం లోపలికి లాగేసింది. అది గమనించిన ఓబులేసు ఎంతో చాకచక్యంతో వ్యవహరించి, అతణ్ని పడవలోకి లాఘవంగా లాగేశాడు. ఓబులేసే గనక లేకుంటే. ఏడుకొండలు జీవితం ఆ రోజుతో ముగిసిపోయి ఉండేది. ఆ సంఘటన తర్వాత వాళ్ల మధ్య స్నేహం మరింత బలపడింది. అయితే ఒకానొక దుర్దినాన ఒక అనుకోని ప్రమాదంలో ఓబులేసు తల్లిదండ్రులు మరణించడంతో, అతని మనసు వికలమైపోయింది. ఎవరెంత చెప్పినా వినకుండా ఊరొదిలేసి ఎటో వెళ్లిపోయాడు. దొరికిన చోట, దొరికిన పనల్లా చేస్తూ చివరికి ముంబయి చేరుకున్నాడు. రకరకాల పనులు చేస్తూ అక్కడే స్థిరపడిపోయాడు. అదృష్టవశాత్తూ ఓబులేసు చేపట్టిన వ్యాపారం కలిసివచ్చి, అతనికి విపరీతమైన లాభాలను తెచ్చిపెట్టింది. దాంతో అనతికాలంలోనే అంచెలంచెలుగా పైకెగబాకాడు. క్రమేణా అతని కనుసన్నల్లో ఒక పెద్ద వ్యాపార సామ్రాజ్యమే ఏర్పడింది. అలాంటి గొప్పవాడు తనకోసం ప్రత్యేకంగా ముంబయి నుంచి వస్తుండటంతో ఏడుకొండలు సంతోషానికి హద్దులేదు. అతను చెప్పిన వార్త విని గూడెం వాళ్లంతా ఎంతో సంతోషించారు.

### మిత్రుడు వస్తున్న విషయం భార్యకు చెప్పి..

"ఆనికి మనింట్లోనే భోజనం ఏర్పాటుసెయ్యి. సిన్నప్పుడు రొయ్యల ఇగురు శానా ఇష్టంగా తినేటోడు. గాబట్టి అది సెయ్యటం మర్సిపోవొద్దు" అని చెప్పాడు ఏడుకొండలు. "మీ దోస్తు గురించి నువ్వింతగనం సెప్పాల్నా? ఓబులెసన్న అంటే నీకెంత ఇష్టమో ఎన్నిసార్లు నువ్వు సెప్పలేదు నాకు. అదంతా నేను సూసుకుంటా" అని భరోసా ఇచ్చిందామె. ఆ గురువారం ఖద్దరు బట్టలు వేసుకుని, నల్ల కళ్లద్దాలు సవరించుకుంటూ వచ్చిన ఓబులేసు, దూరంగా నిలబడి తననే తదేకంగా చూస్తున్న ఏడుకొండలుని చూసి. "అరే ఏడుకొండలూ! మై జిగిరీ దోస్త్! ఏంటింకా అట్లా దూరంగానే ఉన్నావ్? రా రా" అంటూ దగ్గరికి పిలిచాడు. అతణ్ని చూసిన ఆనందంలో ఏడుకొండలు కళ్లవెంట నీరు ధారాపాతంగా కారిపోసాగింది. అది చూసి. 'ఏమిట్రా పిచ్చోడా? ఎందుకీ కన్నీళ్లు?" అంటూ ఆత్మీయంగా కౌగిలించుకున్నాడు ఓబులేసు. ఆరోజు అతణ్ని తమ ఇంట్లో భోజనానికి రమ్మని పిలిచాడు ఏడుకొండలు. రాకరాక తమ ఇంటికి వచ్చిన అతణ్ని లక్ష్మి సాదరంగా ఆహ్వానించింది.

### భోజనాలయ్యాక ఓబులేసు లక్ష్మితో..

"వీడు నా ప్రాణస్నేహితుడు. ప్రేమాభిమానాలు కురిపించడంలో నువ్వుకూడా వాడికి తగ్గ భార్యవనిపించుకున్నావు. నువ్వు చేసిన రొయ్యల ఇగురు నాకెంతో ఇష్టం. నిజంగా ఇట్లాంటి భోజనం చేసి ఎన్నాళ్లయిందో! మీ ఇద్దరికీ చాలాచాలా థాంక్స్" అన్నాడు. "గదేందన్నా అట్లంటవ్. నీ అసుంటి గొప్పోడు మా ఇంటికి వొచ్చుడే ఎక్కువ. ఇది మా అదురుట్టం" అని లక్ష్మి అనడంతో అతను నవ్వేశాడు.

### తర్వాత ఏడుకొండల్ని చూస్తూ..

"సర్లే! నీ గురించి చెప్పు. ఎట్లా ఉంది నీ పని? వేట లాభసాటిగా ఉందా?" అనడిగాడు. "ఎందుకుండదు? ఆ సముద్దరాన్ని నమ్ముకున్నాను. ఆ తల్లే ఇంత కూడు బెడుతున్నది. నా సంగతి సరే.. నువ్వు బొంబై బోయి ఎన్ని తిప్పలు వడ్డవో ఏమో తెల్వదు గానీ, మొత్తానికి గొప్ప యాపారయేత్తవైనావని అందరూ సెప్పుకొంటుంటే ఇన్నాను. శానా సంతోసం ఏసినాది" అన్నాడు. "ఈ బిజినెసుల్లో ఎన్ని తలనొప్పులో నీకేందెల్సు. సర్లే.. ఈ గొడవ ఎప్పుడూ ఉండేదే! అట్లా బీచికి వెళ్లి కాసేపు కబుర్లు చెప్పుకొందాం పద" అంటూ అతణ్ని బయల్దేరదీశాడు. లక్ష్మికి వీడ్కోలు చెప్పి ఏడుకొండలుతో కలిసి ఓబులేసు వెళ్లేసరికి, బీచ్ చాలా సందడిగా ఉంది. ఇద్దరూ వాళ్లు చిన్నతనంలో ఆడుకునే చోటుకే వెళ్లి కూర్చున్నారు. కొద్దిసేపు ఆ మాటా ఈమాటా మాట్లాడుకున్న తర్వాత. "ఒరే! నీ పడవ తియ్యరా. సముద్రం మీదికి వెళ్లి చాలా రోజులైంది" అన్నాడు ఓబులేసు. అతనలా అడగడం ఆలస్యం.. ఏడుకొండలు వెంటనే అతణ్ని తన పడవ దగ్గరికి తీసుకెళ్లాడు. సముద్రం చిన్నచిన్న అలలతో నవ్వుతూ ఆ స్నేహితులిద్దరినీ ఆహ్వానించింది. అలా వాళ్లు మాటల్లోపడి తీరం నుంచి కాస్త దూరంగానే వెళ్లారు. ఆ సమయంలో ఉన్నట్లుండి అక్కడి వాతావరణంలో ఏదో మార్పు వచ్చింది. రక్తంతోనూ, సముద్రపు నీళ్లతోనూ తడిసిపోయి ఉన్న ఓబులేసు శరీరాన్ని ఏడుకొండలు భుజంపైన వేసుకుని రావడం చూసిన గూడెం జనం.. "ఏటయినాది%ౌ%" అంటూ అతని చుట్టూ గుమిగూడారు. ఓబులేసు శరీరాన్ని నేలపైకి దించిన ఏడుకొండలు, మౌనంగా ఆ శవాన్నే చూస్తుండిపోయాడు. అతను ఏడవడం కూడా మర్చిపోయేంతగా దిగ్భ్రాంతిలో మునిగిపోయి ఉన్నాడనీ అందరూ అర్థం చేసుకున్నారు. క్షణాల్లో అక్కడ పోలీసు వ్యాను ప్రత్యక్షమైంది.

### ఏమైందన్న పోలీసుల ప్రశ్నకు అతికష్టంమీద..

"సముద్దరంలో సరదాగా శికారు సేద్దామని మా ఓబులేసు అడిగితే కాదనలేక పడవ తీసినాను సారూ! కాసింత లోపలికెల్లినంక ఒక పెద్ద అల వొచ్చి మా పడవను ఎంత గట్టిగా తాకిందంటే.. ఆ దెబ్బకు అది గింగరాలు తిరుగుతూ పైకి ఎగిరింది. మేము దాన్లోంచి నీళ్లల్లో పడిపోయినం. కానీ, దురదుట్టం ఏటంటే.. ఆ పైకెగిరిన పడవ సరిగ్గా వొచ్చి మా వోడి తలమీద పడినాది. దాంతో ఆడి తల పగిలినాది. ఎంటనే ఈడ్ని ఒడ్డుకు తెచ్చేసినా. కానీ, అప్పటికే రక్తం శానా కారిపోయినాది. ఒడ్డుకు తెచ్చేలోపల ఆడు.." ఇక ఏడుకొండలు నోట మాట పెగల్లేదు. ఇంకా పెళ్లికూడా కాని ఓబులేసు, అలా పుట్టిన ఊరిలోనే మట్టిలో కలిసిపోవడం అందరినీ ఎంతగానో కదిలించింది. అతని అంత్యక్రియలు ఏడుకొండలు చేతుల మీదుగానే జరిగాయి.అందరూ శ్మశానాన్ని విడిచిపోతున్నా ఏడుకొండలు మాత్రం అక్కడే స్నేహితుని చితికి కాస్త దూరంలో కూలబడి ఉండటం చూసి, అందరి మనసులూ ద్రవించాయి. తన ప్రాణాన్ని రక్షించిన ఓబులేసు, తన కళ్లముందే చనిపోవడం చూసిన అతను.. దిగ్భ్రాంతికి గురయ్యాడని అక్కడ అందరికీ అర్థమైంది. అతణ్ని ఓదార్చడం అక్కడ ఎవ్వరి తరమూ కాలేదు. "ఇక గూడేనికి పోదాం రా!" అంటూ ఎవరెంత బతిమిలాడినా అతను అక్కణ్నుంచి కదలలేదు. అతని వ్యధ అంత తేలిగ్గా తీరేది కాదనుకుంటూ ఒక్కొక్కరూ అక్కణ్నుంచి వెళ్లిపోయారు.

"మనం ఎంత బాధపడినా పోయినోడు తిరిగొత్తాడా సెప్పు. పొద్దుగాలనుంచి పిల్లలు బువ్వకూడా సరిగ్గా తినలేదు. నేనింటికెల్తన్నా. నువ్వా సీకటడకముందే వచ్చేయ్" అని చెప్పి.. అతని భార్య కూడా వెళ్లిపోయింది. అక్కడ అతను ఒంటరిగా మిగిలిపోయాడు. జరిగిందంతా అతనికి ఒక కలలాగా అనిపించసాగింది. ఒకసారి అది మొత్తం అతని కళ్లముందు గిర్రున తిరిగింది.

### ఓబులేసును పడవ ఎక్కించుకుని కొంతదూరం పోయాక..

"ఇప్పుడు సెప్పు. ఇంకేటి సంగతులు!" అని అడిగాడు ఏడుకొండలు. "మన బెస్త గూడేలన్నిటికీ నువ్వే నాయకుడివి కాబట్టి నువ్వో పనిచేయాలి. అది చెబుదామనే నిన్నింత దూరం తెచ్చింది" అన్నాడు ఓబులేసు. "సెప్పు. నీకోసం ఏటైనా సేస్తా!" అన్నాడు ఏడుకొండలు. "చెప్తాను. నేనీ ఊర్లో ఒక ఫైవ్‌స్టార్ హోటల్లో దిగాను. అసలు నిన్నే అక్కడికి పిలుద్దామని అనుకున్నాను. కానీ గోడలకు చెవులుంటాయి. మా బిజినెస్‌లో ఎవ్వడినీ నమ్మకూడదు. కానీ, నువ్వు నా ప్రాణస్నేహితుడివి. అందుకే నిన్ను నమ్మాను. నా బిజినెస్ పార్ట్‌నర్‌గా చేయి కలుపుతానని మాటివ్వు" అన్నాడు ఓబులేసు. "నువ్వేటి సెబుతున్నావో నాకొక్క ముక్కగూడా అర్థం కాలేదు!". "అక్కడికే వస్తున్నా. నేను ముంబయిలో చేసే బిజినెస్‌కు కావాల్సింది అమ్మాయిలు.." అని ఒక్క క్షణం ఆగాడు ఓబులేసు. "అంటే.. అమ్మాయిలకు ఉజ్జోగాలు ఇచ్చే బిగినెస్సా?" అనడిగాడు ఏడుకొండలు.. పడవ తెడ్డు వేస్తూ. "ఓరి వెర్రి మొఖమా! నేను చెప్పేది పూర్తిగా విను. అరబ్బు దేశాల్లో మనదేశం అమ్మాయిలకు చాలా డిమాండుంది. డబ్బు ఆశ ఉన్నవాళ్లనూ, పేదవాళ్లనూ నేను ఎరవేసి పట్టుకుని, వాళ్లకు అరబ్బు దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి తీసికెళ్లి.. అక్కడ షేకులకు అమ్మేస్తుంటాను" అంటూ చెప్పాడు ఓబులేసు.ఆ మాట వినగానే ఏడుకొండలు నిశ్చేష్టుడయ్యాడు. "గదేం బిగినెస్? పాపం కాదా?" అనడిగాడు. "పాపం %-% పుణ్యం అంతా ట్రాష్. డబ్బు ఒక్కటే నిజం. ఇక్కడ మన వాళ్లందరికీ నువ్వే లీడర్‌వు కాబట్టి.. ఇక్కడున్న మన కులపోళ్లలో మంచి వయసులో ఉన్న అమ్మాయిల్ని మెల్లిగా మాయమాటలు చెప్పి, ముంబయిలో నా దగ్గరికి పంపించు. కొద్దిరోజుల్లో నాలాగే నువ్వూ లక్షాధికారివై పోతావు!". "సీ.. సీ.. అంత నీతిమాలిన పని నేను జేస్తానని ఎట్టా అనుకున్నావు రా?".. ఛీత్కారంగా అన్నాడు ఏడుకొండలు. అప్పటిదాకా ఎంతో గౌరవంగా మాట్లాడిన మిత్రుడు.. ఒక్కసారిగా ఏకవచనంలోకి దిగడం ఓబులేసు గమనించాడు. అయినా దాన్ని పట్టించుకోకుండా. "ఇంకా ఈ నీతీ నిజాయితీ ఏంట్రా? చిన్నప్పటి నుంచీ నువ్వీ గర్భదరిద్రంలో మగ్గుతున్నావు. నిన్నెవరైనా కాపాడారా? నువ్వు నా ప్రాణ స్నేహితుడివి కాబట్టి నీకు లక్షలు సంపాదించే మార్గం చూపిస్తున్నాను. నువ్వూ నా దారిలోకి రా. కొద్దిరోజుల్లోనే నీ దశ తిరిగిపోతుంది" ఆశపెట్టాడు ఓబులేసు. "వొద్దురా! ఈ దరిద్రపు పని నేను సెయ్యను. నువు గూడా దీన్ని ఇక ఆపేసి ఇక్కడే నాతో ఉండిపో! నియ్యతిగా మనకొచ్చింది తిని బతుకుదాం" స్పష్టంగా చెప్పాడు ఏడుకొండలు "ఏంటీ.. వ్యాపారం ఆపెయ్యాలా? ఇక్కడే ఉండిపోవాలా? ఎంత తేలిగ్గా చెప్పావురా. ఇప్పుడు నేను ముంబయ వెళ్లకపోతే ఎన్ని డీల్స్ ఆగిపోతయో.. నాకెన్ని లక్షల నష్టం వస్తుందో తెలుసా? ఇక్కడ నువ్వు కాకపోతే ఇంకొకడు సహాయం చేస్తాడు. నాకు బోడి సలహాలు ఇవ్వడం మాని.. నాతో చెయ్యి కలుపుతావో లేదో చెప్పు" నిష్కర్షగా అడిగాడు ఓబులేసు. "నేను నీతో సెయ్యి కలపను. ఇంకోన్ని కలపనివ్వను".. అంతకంటే నిష్కర్షగా అన్నాడు ఏడుకొండలు. అంతే.. ఒక్కసారిగా అక్కడి వాతావరణంలో మార్పు వచ్చేసింది. గాలి గంభీరమైపోయింది. ఓబులేసు పడవలో లేచి నిలబడి. "కలపనివ్వనంటే.. ఏం చేస్తావు? అసలు నువ్వేం చేయగలవు? ఆఫ్టరాల్ ఒక అర్భక జాలరిగాడివి. నేను పెట్టిన ప్రాణభిక్షతో బతుకుతున్నవాడివి. నాకు నువ్వు పనికి వస్తావని ఇక్కడికి వచ్చానే గానీ, నీ మీద ప్రేమతో రాలేదు. నేనెంత కర్కోటకుడినో నీకు తెలీదు. నాలో జాలి %-% దయ అన్నవి ఏ కోశానా లేవు. నేను తలచుకుంటే నిన్నిక్కడే ఇప్పుడే జలసమాధి చేసి వెళ్లిపోగలను" అన్నాడు కర్కశంగా.

### అది విని ఏడుకొండలు..

"అబం సుబం తెలీని ఆడబిడ్డల ఉసురు పోసుకుంటున్నావని తెలిసినప్పుడే నువ్వెట్టాంటోనివో నాకు అర్థమైంది. ఒకప్పుడు నువ్వు నాకు పేణబిచ్చ పెట్టింది నిజమే గావొచ్చు. అంతమాత్తరాన నువ్ సెప్పే నీతిమాలిన పని సేస్తానని ఎట్టా అనుకున్నావు? నేను ఒక నాయకున్నే కాదు, మానవత్వం ఉన్న మడిసిని కూడా! అందుకే ఎంతోమంది ఆడబిడ్డల్ని రచ్చించడం కోసం ఉప్పుడు నేనీ పని సెయ్యక తప్పడంలేదు. ఎందుకంటే నీలాంటోడు బతికుంటే ఇంకెంతమంది ఆడబిడ్డల బతుకులు బుగ్గిపాలు అవుతయో తెల్వదు" అంటూ.. అదాటున పోటెత్తిన అలలా లేచి, తన చేతిలో ఉన్న పడవ తెడ్డుతో ఓబులేసు తలపైన బలంగా ఓ దెబ్బ వేశాడు. ఒకే ఒక దెబ్బ. అంతే.. దాంతో ఓబులేసు తల రెండుగా విచ్చుకుంది. "అబ్బా.." అని పెద్దగా ఆర్తనాదం చేస్తూ అతను పడవలోంచి నీళ్లలోకి జారిపోయాడు. "నేను సేసిన ఈ పని ఏమాత్తరం తప్పుగాదని నాకు దెల్సు. ఒకేల తప్పయినా.. ఆ దేవుడు నన్ను తప్పకుండా సెమిస్తాడు!" అంటూ ఏడుకొండలు నీళ్లలోకి దూకి, ఓబులేసు శరీరాన్ని పడవలోకి ఎక్కించి, తీరానికి చేర్చాడు. ఆ ఓబులేసే ఒకప్పుడు ఏడుకొండలుకు ప్రాణభిక్ష పెట్టాడన్న సంగతి పోలీసువాళ్లకు గూడెంవాళ్లు చెప్పారు. అందుకే జరిగిందంతా దాచి, కొత్తగా కట్టుకథ అల్లి చెప్పిన ఏడుకొండలు మాటలను పోలీసులు కూడా విశ్వసించారు. వాళ్లకు అతనిపైన అణుమాత్రం అనుమానమైనా రాలేదు. జరిగిందంతా గుర్తుకు రావడంతో ఏడుకొండలు గాఢంగా నిట్టూర్చాడు. వెనుకనున్న సముద్రం మాత్రం అసలు అక్కడ ఏమీ జరగనట్లు, తానేమీ చూడనట్లు ప్రశాంతంగా ఉంది.

### గంద్రకోట సూర్యనారాయణ శర్మ

'సంపాదన కన్నా.. నమ్ముకున్న విలువలే మిన్న!' అని నమ్మిన ఓ నిరుపేద జాలరి కథ 'పోటెత్తిన అల'. రచయిత గంద్రకోట సూర్యనారాయణ శర్మ. 'సూర్య గంద్రకోట' పేరుతో రచనలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలిలో పుట్టిపెరిగారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ (తెలుగు సాహిత్యం) చదివారు. తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో ఏజీఎంగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. వివిధ ప్రక్రియల్లో రచనా వ్యాసంగాన్ని ప్రవృత్తిగా ఎంచుకున్నారు. ఈయన రాసిన కథల్లో 80 వరకు కథలు ప్రచురితమయ్యాయి. పాతిక పైగా కథలు వివిధ పోటీల్లో బహుమతులు గెలుచుకున్నాయి. ముప్పై వరకు కవితలు, గజల్స్ వివిధ పత్రికలలో అచ్చయ్యాయి. ఆనంద హేల, కలలు కౌముది, జాబిల్లి కోసం ఆకాశమల్లె నవలలు రాశారు. 'అసుర మేధం' 24 వారాల సీరియల్‌గా ప్రచురితమైంది. 'ఆనంద హేల' నవల పుస్తకరూపంలో విడుదలైంది. నమస్తే తెలంగాణ %-% ముల్కనూరు సాహితీ పీఠం నిర్వహించే కథల పోటీలో బహుమతి గెలుపొందడం ఇది రెండవసారి.

# స్త్రీలకు గండం అండాశయ క్యాన్సర్

ఒవేరియన్ (అండాశయ) క్యాన్సర్ స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో మూడో స్థానంలో ఉంటుంది. రొమ్ము క్యాన్సర్‌ది మొదటి స్థానం కాగా రెండో స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఆక్రమించాయి. ఇక అండాశయ క్యాన్సర్ లక్షణాలు అంత త్వరగా బయటపడవు. పైగా ఇది చాపకింద నీరులా శరీరంలో ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. కాబట్టి, దీన్ని నిశ్శబ్ద హంతకిగా పేర్కొంటారు. ఈ క్యాన్సర్ మొదటి, రెండో దశల్లో స్వల్ప లక్షణాలు ఉండటంతో రోగులు వాటిని పెద్దగా పట్టించుకోరు. 60 నుంచి 70 శాతం మంది వ్యాధి ముదిరిన తర్వాతనే వైద్యులను ఆశ్రయిస్తుంటారు. దీంతో చాలామంది ఈ వ్యాధికి గురై తమ ఆరోగ్యాన్ని మరణం అంచులకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో అండాశయ క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలి. అండాశయాల్లో క్యాన్సర్ కణాలు అపరిమితంగా పెరిగిపోయి పక్కన ఉన్న కణజాలానికి, ఇతర భాగాలకు వ్యాపించడాన్ని అండాశయ క్యాన్సర్ అంటారు. అండాశయాలు స్త్రీలలో గర్భాశయానికి రెండు వైపులా బాదం పప్పు పరిమాణంలో ఉంటాయి. ఇవి అండాల ఉత్పత్తితోపాటు ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ అనే హార్మోన్లను విడుదల చేస్తాయి. ఈ హార్మోన్లే స్త్రీలలో నెలసరికి దోహదపడతాయి. ఇవి సక్రమంగా విడుదలైనంత కాలం సంతాన లేమి, ఇతర గైనిక్ సమస్యలు దరిచేరవు. ఇక స్త్రీలకు ప్రమాదకరంగా పరిణమించే అండాశయ క్యాన్సర్ వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం కూడా ఉంది. అయితే, ఇలా జరగడానికి కేవలం 5 నుంచి 10 శాతం అవకాశం మాత్రమే ఉంటుంది. మిగిలిన 90 శాతానికి కచ్చితమైన కారణాలను వివరించలేం.

### కుటుంబ నేపథ్యం ఉంటే

రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్లకు ఒకే జన్యువు కారణమవుతుంది. దాన్ని బ్రాకా జన్యువుగా పిలుస్తారు. ఈ జన్యువు ఉన్నవారిలో రొమ్ము లేదా అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ. అందుకని వంశంలో లేదా కుటుంబంలో ఎవరికైనా రొమ్ము క్యాన్సర్ గానీ, అండాశయ క్యాన్సర్ గానీ ఉంటే ఆ కుటుంబసభ్యులకు ఈ క్యాన్సర్లు వచ్చే అవకాశం 5 నుంచి 10శాతం వరకు ఉండొచ్చు. బ్రాకా జన్యువులో బ్రాకా-1, బ్రాకా-2 అని రెండు రకాలు ఉంటాయి. బ్రాకా-1: ఇది రొమ్ము, అండాశయానికి సంబంధించింది. ఇది ఉన్నవారిలో రొమ్ము, అండాశయ క్యాన్సర్లు వచ్చే అవకాశాలు అధికం. బ్రాకా-2: ఇది రొమ్ము, అండాశయంతోపాటు స్త్రీ, పురుషుల్లో పాంక్రియాటిక్ క్యాన్సర్, పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లకు కారణం అవుతుంది. కాబట్టి, కుటుంబ నేపథ్యం ఉన్నవారికి బ్రాకా పరీక్ష చేయించడం ఉత్తమం. ఈ పరీక్షలో బ్రాకా పాజిటివ్ వస్తే క్యాన్సర్ ముప్పు తగ్గించే సర్జరీలను ముందస్తుగా చేసి, రెండు అండాశయాలను తొలగించడం జరుగుతుంది.

### అండాశయ క్యాన్సర్ మూడు రకాలు

అండాలు, స్త్రీ హార్మోన్లయిన ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్‌లను ఉత్పత్తి చేసే అండాశయాలలో అపరిమితంగా పెరిగే కణాల ఆధారంగా అండాశయ క్యాన్సర్ మూడు రకాలు. అవి:

1. ఎపిథీలియల్ ఒవేరియన్ క్యాన్సర్: 90శాతం వరకు వయసు పైబడిన స్త్రీలలో వస్తుంది.
2. జెర్మ్ సెల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాల నుంచి పుడతాయి. యుక్త వయసు అమ్మాయిలలో ఈ క్యాన్సర్ తలెత్తుతుంది.
3. స్ట్రోమల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాలలో హార్మోన్లు ఉత్పత్తి అయ్యే చోట తయారవుతాయి. స్త్రీలలో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు చాలా ఎక్కువగా, దీర్ఘకాలికంగా విడుదలవుతూ ఉంటే ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ. స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో అండాశయ క్యాన్సర్ 3వ స్థానంలో ఉంది.



పైన పేర్కొన్న 3 రకాలే కాకుండా ఇంకా ఉప రకాలు ఉంటాయి. స్త్రీలలో 50ఏళ్లు పైబడిన తర్వాత ఎక్కువగా కనిపించే అండాశయ క్యాన్సర్‌ను నిశ్శబ్ద హంతకిగా పేర్కొనవచ్చు. లక్షణాలు ఆలస్యంగా బయటపడతాయి కాబట్టి వ్యాధి ముదిరిన తర్వాతే రోగులు డాక్టర్లను సంప్రదిస్తుంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే%ౌ% అండాశయాలు పొత్తికడుపులో చాలా లోపలికి ఉంటాయి. కాబట్టి లక్షణాలు చాలా ఆలస్యంగా వెలుగుచూస్తాయి. అంతేకాకుండా అజీర్తి, యూరినరీ ఇన్ఫెక్షన్స్ వంటి లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించే అవకాశం ఉంటుంది. తొలిదశలో ఈ లక్షణాలు అంత తీవ్రంగా లేకపోవడం వల్ల ఈ క్యాన్సర్‌ను గుర్తించడం అంత సులువు కాదు. అండాశయ క్యాన్సర్‌గా అనుమానించడానికి కొన్ని లక్షణాలు బయటపడవచ్చు.

లక్షణాలు: కడుపు ఉబ్బరంగా, నొప్పిగా ఉండటం. అజీర్తి, వికారం, తేన్పులు తదితర జీర్ణసంబంధ సమస్యలు. యోని స్రావాలు అసాధారణంగా ఉండటం. మూత్రం ఎక్కువగా లేదా తరచుగా రావడం. అలసట, జ్వరం. ఎక్కువగా లేదా అంతకుముందులా ఆహారం తీసుకోకపోవడం. కొంచెం తినగానే కడుపు నిండినట్టు ఉండటం. ఊపిరి కష్టంగా ఉండటం. కలయిక కష్టంగా అనిపించడం. వెన్నునొప్పి లేదా నడుము నొప్పిగా అనిపించడం. అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం. నెలసరి సక్రమంగా లేకపోవడం. ముందస్తు పరీక్షల్లో బ్రాకా పాజిటివ్ రావడంతో ప్రముఖ హాలీవుడ్ నటి ఏంజెలినా జోలి ముందుజాగ్రత్తగా తన రెండు రొమ్ములు తొలగించుకుని రీకన్‌స్ట్రక్షన్ చేయించుకున్నారు. దీనివల్ల రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది.

### వీరిలో ఎక్కువ

కుటుంబ నేపథ్యం కలిగిన స్త్రీలలో.
పిల్లలు కలగని వారు.
సంతానం కోసం అధిక మోతాదులో మందులు వాడిన వారిలో.
హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీని దీర్ఘకాలికంగా తీసుకున్న వారు.
కొవ్వు పదార్థాలు, మాంసాహారం ఎక్కువగా తీసుకునే వారిలో.

వ్యాధి నిర్ధారణ ఇలా

అనుమానిత లక్షణాలు ఉంటే అల్ట్రా సౌండ్‌లో సీఏ-125 మార్కర్ పరీక్ష చేయించుకోవాలి. దీంతోపాటు రక్త పరీక్షలు, పాప్ టెస్ట్ తదితర పరీక్షలతోపాటు సీటీ-స్కాన్, ఎంఆర్ఐ వంటివి కూడా అవసరమవుతాయి. రొమ్ము క్యాన్సర్‌కు కారణమయ్యే బ్రాకా జీన్ మ్యుటేషన్‌లో తేడాలు ఉన్నప్పుడు ఈ క్యాన్సర్ పరీక్షలు 25 ఏళ్ల వయసు నుంచి చేయించుకోవడం ఉత్తమం. మెనోపాజ్ దశకు ముందు నుంచే ఈస్ట్రోజన్ హార్మోన్‌ను మాత్రమే 5 నుంచి 10 ఏళ్ల కంటే ఎక్కువగా తీసుకుంటే ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరగవచ్చు. ప్రొజెస్టిరాన్ హార్మోన్ కాంబినేషన్‌లో ఈస్ట్రోజన్ తీసుకుంటే ఆ ముప్పు కొంతవరకు తగ్గేందుకు ఆస్కారం ఉంది. అన్ని క్యాన్సర్లలో లాగే అండాశయ క్యాన్సర్‌లోనూ 4 దశలు ఉంటాయి.

1వ దశ: వ్యాధి ఒకటి లేదా రెండు అండాశయాలకు మాత్రమే పరిమితమవుతుంది

2వ దశ: గర్భాశయానికి వ్యాప్తి చెందుతుంది.

3వ దశ: అండాశయాలు, గర్భాశయంతోపాటు లింఫ్ నాళాలు, పొత్తికడుపు లైనింగ్‌కు వ్యాపిస్తుంది.

4వ దశ: పైవాటితోపాటు శరీరంలో ఇతర అవయవాలకు సోకుతుంది.

సర్జరీ థెరపీలతో చికిత్స

వ్యాధి దశల ఆధారంగా సర్జరీ చేయడం, థెరపీలు వంటి చికిత్స ఇవ్వాల్సి ఉంటుంది. థెరపీలు ఎంతకాలం ఇవ్వాలో కూడా వ్యాధి ఉన్న దశపైనే ఆధారపడి ఉంటుంది. కుటుంబ నేపథ్యం ఉండి, బ్రాకా పాజిటివ్ వచ్చిన వారు పిల్లలు పుట్టిన తర్వాత ముందుజాగ్రత్తగా అండాశయాలను తొలగించుకోవచ్చు. ఒకవేళ క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ జరిగితే సర్జరీ, హైపెక్ కీమో థెరపీ చేస్తారు. హైపెక్ అనేది అత్యాధునిక చికిత్సా విధానం. ఇందులో సర్జరీ పూర్తయిన వెంటనే 41- 43 డిగ్రీల ఉష్ణోగ్రతతో కీమో ఇస్తారు. ఈ అండాశయ క్యాన్సర్ చికిత్స తర్వాత మళ్లీ 40 శాతం మందిలో తిరగబెట్టేందుకు ఆస్కారం ఉంది. అప్పుడు కూడా కీమో థెరపీతోనే చికిత్స అందిస్తారు. కొన్ని సందర్భాల్లో ఒక ప్రదేశంలోనే ఆలస్యంగా వస్తే రెండోసారి కూడా సర్జరీ చేయవచ్చు. మనోబలంతో ఉంటే మంచి ఫలితాలు, మెరుగైన జీవితాన్ని పొందడం సాధ్యమే.




# మిత్ర సమ్మేళనం

ఘోటకముఖుడు తన కథ చెబుతున్నాడు. ..అలా తన భార్య అయిన మిత్రవింద చేత ప్రబోధింపబడిన చక్రధర నాయకుడు.. భోజనం తరువాత నన్ను కచేరీ చావిడికి తీసుకువెళ్లాడు. అక్కడ విపులుని నగరం నుంచి చక్రధరుడు వెంటబెట్టుకుని తెచ్చిన వేశ్యాపుత్రికలు ఉన్నారు. మమ్మల్ని చూడటంతోనే లేచి నిలబడ్డారు. ఘోటకముఖుడు తన కథ చెబుతున్నాడు. ..అలా తన భార్య అయిన మిత్రవింద చేత ప్రబోధింపబడిన చక్రధర నాయకుడు.. భోజనం తరువాత నన్ను కచేరీ చావిడికి తీసుకువెళ్లాడు. అక్కడ విపులుని నగరం నుంచి చక్రధరుడు వెంటబెట్టుకుని తెచ్చిన వేశ్యాపుత్రికలు ఉన్నారు. మమ్మల్ని చూడటంతోనే లేచి నిలబడ్డారు. "అమ్మాయిలూ! మీరెవరో, ఎక్కడినుంచి వచ్చారో వివరంగా చెప్పండి. మీ స్వస్థానానికి మిమ్మల్ని చేర్చే పూచీ నాది" అన్నాడు చక్రధర నాయకుడు."మహారాజా! మాది పాటలీపుత్రం. మేము రతినూపుర అనే వేశ్యపుత్రికలం. నా పేరు చిత్రసేన, దీనిపేరు రతిమంజరి. నా భర్త దత్తుడనే విద్వాంసుడు. దీని భర్త గోణికాపుత్రుడు. మేము తల్లి సంపదలను, గుణాన్నీ వదిలేశాం. మగనాలులుగా మారిపోయాం. గోణికాపుత్రుని వెంట దత్తుణ్ని కలుసుకోవడానికి ధారానగరం వెళ్తుండగా.. ఒక మతంగ యోగిని మా వెంట పడింది. 'మేం వేశ్యాధర్మాలను విడిచిపెట్టాం' అని ఎంత చెప్పినా వినలేదు. చివరికి ధారానగరం నుంచి ఒక బండిలో మమ్మల్ని బలవంతంగా తీసుకుపోయి, విపులుడనే మహారాజు చెంతకు చేరింది. వెలయాలికి నీతి ఎక్కడిదని ఆ మహారాజు మమ్మల్ని ఈసడించాడు. అయినా మేము మా వ్రతాన్ని విడిచిపెట్టలేదు. ఇంతలో అతగాడు మిమ్మల్ని ఎందుకో పిలిపించాడు. మీవెంట పంపాడు. ఇదీ జరిగింది" అని చిత్రసేన చెప్పడం పూర్తి చేసింది. మాటతో నాకు మేను ఉప్పొంగింది.

### నేను చక్రధర నాయకుడితో..

"రాజా! ఈ గణికల భర్తలు నాకు ప్రాణస్నేహితులు. ప్రస్తుతానికి వారు ధారానగరంలో ఉన్నారు. వీళ్లను తమ భర్తలతో కలిపే బాధ్యత నాకు అప్పగించండి. నేను తీసుకువెళ్తాను" అని కోరాను. "అంతకంటే కావాల్సింది ఏముంది? మీకు కావాల్సినన్ని రోజులు ఇక్కడ విశ్రాంతి తీసుకుని బయల్దేరవచ్చు" అని సెలవిచ్చాడు చక్రధరుడు. నేను ఒకనాడు చక్రధరుని ఇల్లాలు మిత్రవిందతో.. ఆమెను పరమ పతివ్రత, దత్తభాగవతంలో గొప్ప వైరాగ్యభోధ చేసిన మహాతల్లి అయిన మదాలసతో పోల్చాను. మదాలస చరితాన్ని ఆమె మనసుకు ఆనందం కలిగేలా చెప్పాను. దాంతో పరోక్షంగా త్వరలో నీకు పుత్రసంతానం కలగాలి! అని కథాశ్రవణ ఫలరూపంగా ఆశీర్వదించినట్లయింది.వారు ఆ కథ విని ఆనందిస్తున్న సమయంలో.. ముసలావిడతో నా మనోభీష్టాన్ని తెలియచేశాను. దానికి చక్రధర నాయకుడు, మిత్రవింద సైతం ఆమోదించారు. సుముహూర్తం చూసి, వారి కుమార్తె అయిన



జాంబవతిని నాకిచ్చి పెళ్లి చేశారు. కొంతకాలం ఆమెతో సుఖించిన తరువాత, నాకు మిమ్మల్ని కలుసుకోవాలనే సంగతి జ్ఞాపకం వచ్చింది. చిత్రసేనను, రతిమంజరిని వెంటబెట్టుకుని ఇలా వచ్చేశాను. మీరున్న చోటు తేలికగానే తెలుసుకోగలిగాను. ఇదీ జరిగింది...అని ఘోటకముఖుడు తన కథను పూర్తి చేశాడు."మిత్రమా! నీకొక సంగతి చెప్పనా?" అని అడిగాడు గోణికాపుత్రుడు. "ఏమిటీ!?" అని ఘోటకముఖుడు ఆశ్చర్యంగా చూస్తుండగానే.. "ఇంతకాలం నుంచి ఏ మహాసాధ్విని రక్షించడానికి నువ్వు ప్రయత్నించావో ఆ లీలావతి.. ఇప్పుడిక్కడే ఉంది" అని పూర్తి చేశాడు. "మిత్రమా! ఇంకో ఆశ్చర్యం కలిగించే సంగతి చెప్పనా?" అన్నాడు సువర్ణనాభుడు. మధ్యలోనే గోణికాపుత్రుడు అందుకుని.. "నువ్వు ఇంతకాలం ఏ పెద్దమనిషికి సహకరించి, ఈ లీలావతిని ఆయనతో కలపాలని ప్రయత్నించావో.. ఆ పెద్దాయన మరెవరో కాదు.. సాక్షాత్తూ భోజ మహారాజు" అని చెప్పాడు. ఘోటకముఖుడికి మరింత ఆనందం కలిగింది.చారాయణుడు కొనసాగిస్తూ.. "నన్ను గాడిదగా చేసిన భైరవుడే భోజ మహారాజును, ఆయన భార్య లీలావతిని కూడా జంతువులుగా మార్చాడు. భోజులవారు వాడి బారినుంచి కాళిదాసు చాతుర్యంతో తప్పించుకున్నారు. మహారాణి లీలావతి కూడా ఇదిగో.. ఈ సువర్ణపదిక వల్ల తన పూర్వరూపానికి రాగలిగారు" అని చెప్పాడు.మిత్రుల మధ్య ఆ మాటలు జరుగుతుండగా, మేలిముసుగు మాటున లీలావతి వారి వద్దకు వచ్చింది. ఘోటకముఖునికి నమస్కరించింది.అతడు సంతోషించాడు. "ఇంతకూ మన దత్తకుడేమయ్యాడు?" అనిప్రశ్నించాడు. ఆ ప్రశ్నకు సువర్ణనాభుడు సమాధానమిచ్చాడు. "ఒక యక్షుని శాపం వల్ల మన దత్తకుడు స్త్రీగా మారాడు. ఏడాది తరువాత తన పూర్వరూపానికి వచ్చాడు. కానీ, శాపావశాన్ని చెబుతూ యక్షుడు పెట్టిన నియమాన్ని మరిచిపోయి, మళ్లీ స్త్రీరూపానికి మారిపోయాడు. నిజానికి వాడెక్కడున్నాడో తెలియదు. కానీ, యువరాజు చిత్రసేనుల వారి ప్రియురాలిగా ఉన్నది వాడేనని కొందరు చెవులు కొరుక్కుంటున్నారు!". "ఏమిటీ గందరగోళమంతా.. వాడే అని మనకు తెలిసి ఉంటే మనమే వెళ్లి, గతాన్ని గుర్తుచేద్దాం. ఆ యక్షుడు ఎక్కడున్నాడో తెలుసుకుని, మన్నించమని కోరుదాం" అన్నాడు ఘోటకముఖుడు సాలోచనగా. "ఆ అవకాశమే లేదు. భైరవుడు ఆ యక్షుణ్ని కూడా ఏదో జంతువుగా మార్చాడు. ముందు వాడి భరతం పడితే తప్ప, మనం దత్తకుణ్ని రక్షించుకోలేం" అని చెప్పాడు సువర్ణనాభుడు."మరో రెండురోజుల్లో ఆ భైరవుడి జంతుప్రదర్శన జరగబోతున్నది. అప్పుడు నా సిద్ధులతో వాణ్ని భయపెడతాను. లొంగివచ్చేలా చేస్తాను. వాడు జంతువులుగా మార్చిన వారందరినీ విడిపిస్తాను" అని కుచుమారుడు ప్రతిజ్ఞ చేశాడు. ప్రదర్శన రోజు రానేవచ్చింది. పురమందిరంలో అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. దాదాపు వెయ్యిమంది ప్రేక్షకులు వచ్చారు. స్త్రీలకు, పురుషులకు ప్రత్యేకంగా ఆసనాలు సమకూర్చారు. లీలావతి, రుక్మిణి మొదలుగా గల స్త్రీలందరూ ఒకపక్క కూర్చున్నారు. చారుమతి వేషంలో ఉన్న దత్తకుడు కూడా.. ప్రదర్శన చూసివద్దామని యువరాజు చిత్రసేనుణ్ని తెగ బతిమాలాడు. దాంతో చిత్రసేనుడు ఒక ఆలోచన చేశాడు. చారుమతికి పురుష వేషం వేయించాడు. వారిద్దరూ ఎవరికంటా పడకుండా ఒకమూలగా కూర్చున్నారు. కుచుమారుడు మొదలైన ఆరుగురు మిత్రులూ ఒక దగ్గర కూర్చున్నారు. కాళిదాసుతోసహా భోజరాజు సమయానికి విచ్చేశాడు. ఘోటకముఖుడు ఆయనను సందర్శించాడు. భోజరాజు తనకు ఎంతో సాయం చేసిన ఘోటకముఖుణ్ని ఆలింగనం చేసుకుని, సన్మానించాడు. "ఆహా! నా లీలావతి కూడా లభిస్తే నా జీవితంలో ఇదే సుదినం అవుతుంది" అన్నాడు ఆనందబాష్పాలు రాల్చుతూ. "మహారాణిగారు కూడా ఇక్కడే ఉన్నారు ప్రభూ!" అని ఘోటకముఖుడు విన్నవించాడు. "ఈ ప్రదర్శన పూర్తయిన తరువాత ఆమెను కలుసుకోవచ్చు" అని చెప్పాడు. భైరవుడి జంతు ప్రదర్శన మొదలైంది.క్రూర జంతువులు, అడవి జంతువులు, పెంపుడు జంతువులు అనేకం బోనులలో వేదిక మీదికి తీసుకువస్తున్నారు. ఒక్కొక్క జంతువు చేత ఒక్కొక్క విన్యాసం చేయించసాగాడు భైరవుడు.కొద్దిసేపటి తరువాత కుచుమారుడు పైకిలేచాడు. వేదికను సమీపించాడు. తన మెడలోని అస్థిమాలను చేత పట్టుకుని, మృగాలనే చూస్తూ హుంకారహేల చేశాడు. అంతే.. వెనువెంటనే మృగాలన్నీ వచ్చి కుచుమారుని పాదాలవద్ద వినయం చూపుతూ నిలిచిపోయాయి. భైరవుడు తన చేతనున్న బెత్తాన్ని చూపిస్తూ వెనక్కు రమ్మని ఒక ఎలుగుబంటిని పిలిచినా, వెనక్కి పోలేదు. బెత్తంతో కొట్టబోయేసరికి బొబ్బపెడుతూ భైరవుణ్ని రక్కింది. మరో పులిని బెదిరించేసరికి, కరవబోయింది. భైరవుడు ఎంతగా ప్రయత్నించినా ఏ మృగమూ వెనుతిరిగి రాలేదు. అప్పుడు వాడు చెయ్యెత్తి కుచుమారుడి వైపు చూపిస్తూ.."వీడెవడో ప్రయోగం చేశాడు మహారాజా! ఇలా అయితే నా ప్రదర్శన జరిగేట్లు లేదు. వీణ్ని ప్రయోగం ఉపసంహరించమని ఆజ్ఞాపించండి" అని భోజరాజును ప్రార్థించాడు. వెనువెంటనే చారాయణుడు పైకి లేచాడు. "ఓరీ! నన్నెప్పుడైనా చూశావా? నా ముఖం చూసి చెప్పు" అని గద్దించాడు. భైరవుడు గుటకలు మింగాడు. "గురువును చంపిన మహాపాతకుడా! నీ పాపం నేటికి పండింది" అన్నాడు చారాయణుడు. "ఆడవారిని చెరపట్టిన నీకు ఏ శిక్ష విధించినా తక్కువే!" అని ఘోటకముఖుడు గద్దించాడు. ఇంతలో వేదికమీద నుంచి భైరవుడు పారిపోతుండగా కోతులు ఆటంక పరిచాయి. కుక్కలు తరిమాయి. గుర్రాలు తన్నాయి. వాడు వేదికపైనే అటూఇటూ పరుగెడుతుండగా.. ప్రేక్షకులు గొల్లున నవ్వసాగారు.కుచుమారుడు మరోసారి హుంకారం చేశాడు. ఒక ఎలుగుబంటి వెళ్లి, భైరవుణ్ని చాచి లెంపకాయ కొట్టింది. వాణ్ని లాక్కువచ్చి, కుచుమారుని పాదాలమీద పడేసింది. కుచుమారుడు అప్పుడు భైరవుడి తలను పాదాలతో తన్నుతూ.. "గురుద్రోహీ! పరమ తపోనిధి అయిన ఆ సిద్ధుని పరిమార్చి ఏం గొప్ప సంపదలు మూట కట్టుకున్నావు? యముడు నీ నిమిత్తమై కొత్త నరకాన్ని కట్టిస్తున్నాడు. పదపద. నీవింక ఈ భూమిలో ఉండదగినవాడవు కావు" అని పలికాడు.భైరవుని కాళ్లకు, చేతులకు సంకెళ్లు తగిలించారు.

ఆరుగురు మిత్రులూ కలిసి, జంతువులన్నిటినీ పరీక్షించ సాగారు. వాటి మెడల్లోని తాయెత్తులను లాగివేయసాగారు. ప్రతిఒక్క జంతువు నుంచీ ఒక్కొక్కరు చొప్పున మనుషులే వస్తున్నారు. వారిలో యక్షుడు కూడా ఉన్నాడు.సువర్ణనాభుడు తన తోడల్లుడైన యక్షుని వద్దకు వెళ్లి.. "మహాభాగా! రండి. మేమంతా మీకోసమే చూస్తున్నాం!" అంటూ తనతో తీసుకువెళ్లాడు. భోజమహారాజుకు ఆ యక్షుణ్ని చూపించాడు. "మహాత్మా! నువ్వు మానవాతీతుడివి. అయినా మాతోపాటు కలిసిమెలిసి తిరుగుతూ మహోపకారాలు చేశావు. నీ దయ లేకపోతే ఆ భైరవుని వల్ల చారాయణుడు ఈపాటికి పిండివంటగా మారి ఉండేవాడు. నా భార్యను రక్షించడం కోసం కూడా మీరెంతో శ్రమ తీసుకున్నారని తెలిసింది. మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడం లేదు" అని యథోచితంగా స్తోత్రం చేసి, నమస్కరించాడు.తన చరిత్రను కావ్యరూపంగా రచించిన కాళిదాసుకు, యక్షుడు పాదాభివందనం చేశాడు.చిత్రసేనుడి పక్కన కూర్చున్న దత్తుణ్ని మొదటిగా గోణికాపుత్రుడు గుర్తించాడు. "అదుగో దత్తుడు.." అని కేకపెట్టాడు.అందరూ వచ్చిచూశారు. పెదవి విరిచారు. "ఇతను దత్తుణ్ని పోలి ఉన్నాడు కానీ, దత్తుడు కాదు. మనల్ని గుర్తుపట్టనే లేదు!" అన్నారు. ఆ సందడిలో రుక్మిణి వచ్చింది. "నాకు గర్భాన్ని కలిగించిన వ్యక్తి.. అచ్చంగా ఈ పోలికలోనే ఉన్నాడు. కానీ, ఇతను మాత్రం అతను కాదు" అన్నది.అయితేమరి చిత్రసేనుడితో ఉన్నది ఎవరు? అని సమస్య వచ్చింది.అప్పుడు.. "అల్లుడే కోడలైంది కదా!" అని భోజరాజు సంస్కృత ఛందస్సులో ఒక సమస్యను కాళిదాసు ముందు పెట్టాడు.దానికి కాళిదాసు శ్లోకంలోనే చెప్పిన సమాధానానికి సారాంశం ఇది..

మన్మథుని పోలి ఉన్న దత్తకుడు భోజరాజ పుత్రికకు గర్భం కలగచేసి.. యక్షుని శాపం వల్ల అమ్మాయిగా మారాడు. చిత్రసేనుడికి భార్యగా ఉన్నాడు. అందువల్ల ఓ రాజా! నీకు అల్లుడే కోడలయ్యాడు.కాళిదాసు చేసిన ఆ పూరణ వింటూనే సభాసదులందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.సువర్ణనాభుడు మొదలైన ఆరుగురు మిత్రులూ యక్షుణ్ని ఆశ్రయించారు. "ఇతను మా మిత్రుడు. దయచేసి కాపాడండి" అని కోరారు.అప్పుడు యక్షుడిలా పలికాడు. "ఓ కాంతా! అజ్ఞానం కొద్దీ పూర్వం నా రహస్యాన్ని వెల్లడి చేసినందువల్ల నువ్విలా ఉన్నావు. ఇప్పుడు కాళిదాసుగారి అనుగ్రహంతో పురుషునిగా.. దత్తకుడిగా మళ్లీ మారు!".ఈ మాటలు పలకగానే దత్తకుడికి పూర్వరూపం వచ్చింది.భైరవుడికి ఉరిశిక్ష పడింది.చివరికి ఏడుగురు మిత్రులలో..ఇద్దరు రాజులయ్యారు.వారే గోనర్దీయుడు, కుచుమారుడు.మరో ఇద్దరు రాజులకు అల్లుళ్లయ్యారు.వాళ్లే ఘోటకముఖుడు, దత్తకుడు.భోజరాజుకు అల్లుడిగా మారడంతో దత్తకుడు అందరికంటే ఎక్కువ పరపతి కలిగినవాడయ్యాడు.అతనికి వేశ్యాపుత్రిక అయిన చిత్రసేన రెండో భార్య అయింది. అలాగే ఘోటకముఖుడు వరాహపురాన్ని ఏలే చక్రధర నాయకుడికి అల్లుడైన సంగతి విదితమే.ఐదోవాడైన గోణికాపుత్రుడు ఎప్పుడూ భోజరాజ కుమారుడైన చిత్రసేనుడి చెలిమిని విడిచిపెట్టలేదు. ఆరోవాడైన సువర్ణనాభుడు యక్షకన్యను పెళ్లాడాడు.ఏడోవాడైన చారాయణుడు వేదపండితుని కుమార్తెను పెళ్లాడి సుఖించాడు.ఈ ఏడుగురు మిత్రులూ తదనంతర కాలంలో కామశాస్త్ర ప్రవక్తలలో అగ్రగణ్యులుగా కీర్తి గడించారు.

# ఇన్సులిన్ సూది..



గుండెకు చేటుడయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు.ఇన్సులిన్ ఉపయోగిస్తున్న 45 ఏళ్లు పైబడిన రోగుల గుండె పనితీరుపై వాళ్లు అధ్యయనం చేశారు. ఇన్సులిన్ ప్రభావం వల్ల ధమని కుంచించుకుపోతున్నట్లుగా గమనించారు. ఇలా జరగడం వల్ల ధమని పూర్తిగా తెరుచుకోదు. అప్పుడు గుండె నుంచి శరీరానికి జరిగే రక్త సరఫరాకు ఆటకం కలుగుతుంది. దీంతో గుండె విఫలమవడం (హార్ట్ ఫెయిల్యూర్) జరగుతుందని, చివరికి ప్రాణహానీ ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య మొదలైనప్పుడు గుండె కొట్టుకోవడం (పంపింగ్) కొంచెం కష్టంగా ఉంటుంది. (అధిక) రక్తపోటు, వికలం చెందిన ధమనులు ఉన్నవాళ్లు డయాబెటిస్ వల్ల ఇన్సులిన్ తీసుకుంటూ ఉంటే ధమని మూసుకుపోయే ప్రమాదం మరింత తీవ్రంగా ఉంటుందని కూడా ఈ పరిశోధకులు చెబుతున్నారు

# స్మార్ట్ వర్కర్‌గా మారిపోండి!



ఇప్పుడంతా స్మార్ట్ యుగం. హార్డ్‌వర్కర్ అన్న పేరుకన్నా స్మార్ట్ వర్కర్ అన్న పదానికే ఇప్పుడు క్రేజ్ ఉంది. తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తిని ఇవ్వడం అన్నది ఇటు పనిచేసేవారికీ హాయిగొలిపే అంశమే. మీరూ స్మార్ట్ వర్కర్‌గా మారిపోవాలనుకుంటే ఇదిగోండి కొన్ని టిప్స్.

పనుల జాబితా: రోజును ప్రారంభించబోయే ముందే ఆ రోజు ఏం చేయాలి అన్నదాని మీద అవగాహన ఉండాలి. స్టాండప్ కాల్స్, రివ్యూ, క్లయింట్ మీటింగ్, ఇంటర్నల్ డిస్కషన్స్ ఇలాంటివన్నీ ఎప్పుడెప్పుడు ఉంటాయి అన్నది ఒకసారి అవలోకించుకుంటే, ఆ సమయానికి మిమ్మల్ని మీరు చక్కగా ప్రెజెంట్ చేసుకోగలుగుతారు. ఏ గ్యాప్ దగ్గర విశ్రాంతి తీసుకోవచ్చు. ఏ సమయంలో పనిచేసుకోవచ్చు అన్నదీతెలుస్తుంది

**.ప్రాధాన్యతా క్రమంలో.**.: పనిచేసేప్పుడు కూడా ఏ పని ఎక్కువ ప్రయారిటీ అన్నది చూసుకోవాలి. అంటే 20 శాతం టాస్క్‌లు 80 శాతం పనిని పూర్తిచేస్తాయి. ముందుగా ప్రాధాన్యం ఉన్న అలాంటి వాటిని గుర్తించి, పూర్తి చేసుకుంటే మిగతావి చేయడం సులభం అవుతుంది.

**నో చెప్పండి**: చెప్పిన ప్రతి పనికీ తలూపడం కాకుండా, ముందుగా మీ దగ్గర ఉన్న పనులకు పట్టే సమయాన్నీ వాటి ప్రాధాన్యాన్ని అంచనా వేసుకోండి. అవీ ఇవీ చేయడం కష్టం అనిపిస్తే తప్పకుండా నో చెప్పండి. లేకపోతే లేనిపోని గందరగోళానికి గురై సకాలంలో ఏ పనీ పూర్తిచేయలేరు.ఇంటర్‌వెల్ ఉండాలి: సుదీర్ఘ సమయం పనిచేస్తూ ఉండటం అంటే హార్డ్ వర్క్ చేయడమే. కానీ, క్రమం తప్పకుండా బ్రేక్‌లు తీసుకుంటూ పనులు పూర్తి చేస్తే అది ఒత్తిడిగా అనిపించదు. అధ్యయనాలు చెబుతున్న విషయం ఏమిటంటే ఇలాంటప్పుడు పనులు త్వరగా పూర్తవుతాయట కూడా.

**సత్వర స్పందన**: ఏదైనా ఇష్యూ మీ దగ్గరకి వచ్చినప్పుడు, ఒక మెయిల్‌కు రెస్పాండ్ అవ్వాల్సి వచ్చినప్పుడు వెనువెంటనే దానికి రిట్కప్లై ఇవ్వండి. అవసరమైన వారి దృష్టికి ఆ సమస్యను తీసుకెళ్లండి. దీని తర్వాతే ఆ టాస్క్‌కు సంబంధించిన పని మొదలుపెట్టండి. వెంటనే స్పందిచడం అన్నది స్మార్ట్ వర్కర్ లక్షణాల్లో ప్రధానమైనది.

## వెనుక నుంచి గ్యాస్ ఎక్కువగా వస్తుందా

# అయితే ఈ చిట్కాలను పాటించండి

వెనుక నుంచి గ్యాస్ రిలీజ్ చేయడం అన్నది సహజంగానే అందరికీ జరుగుతూ ఉంటుంది. అయితే కొన్ని సార్లు పలు కారణాల వల్ల గ్యాస్ ట్రబుల్ సమస్య చాలా ఇబ్బందులకు గురి చేస్తుంది. అపాన వాయువు మరీ అతిగా రిలీజ్ అవుతుంది. దీంతో నలుగురిలో ఉన్నప్పుడు తీవ్ర ఇబ్బందులు పడతారు. అయితే గ్యాస్ సమస్య ఇలా తీవ్రంగా వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. వేళ తప్పించి భోజనం చేయడం, అతిగా ఆహారం తినడం, అజీర్తి, కడుపు ఉబ్బరం, శీతల పానీయాలను లేదా చల్లని పానీయాలను అధికంగా తాగడం, టీ, కాఫీలను అధికంగా తాగడం, పప్పు దినుసులను, నట్స్, డ్రై ఫ్రూట్స్‌ను అతిగా తీసుకోవడం, ఆందోళన, ఒత్తిడి.. వంటి కారణాల వల్ల గ్యాస్ సమస్య వస్తుంటుంది. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతోనే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.



### అల్లం..

సాధారణంగా అందరి ఇళ్లలోనూ అల్లం ఉంటుంది. అల్లాన్ని తీసుకోవడం వల్ల గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. భోజనం చేసే ముందు ఒక టీస్పూన్ అల్లం రసం సేవిస్తుండాలి. లేదా అల్లాన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. దీంతో గ్యాస్ ఉత్పత్తి తగ్గుతుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. తిన్న ఆహారం కూడా సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి, మలబద్దకం, కడుపు ఉబ్బరం, కడుపులో మంట వంటి సమస్యలు ఉండవు. గ్యాస్ ట్రబుల్ సమస్యతో బాధపడుతున్నవారికి పెప్పర్‌మింట్ టీ కూడా అద్భుతమైన ఆప్షన్ అని చెప్పవచ్చు. పెప్పర్‌మింట్ టీని పుదీనా ఆకులతో తయారు చేస్తారు. అందువల్ల ఈ హెర్బల్ టీని తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పుదీనాలో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల పెప్పర్‌మింట్ టీని తాగితే జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థలో ట్రాప్ అయి ఉన్న గ్యాస్ కూడా బయటకు వస్తుంది. గ్యాస్ ట్రబుల్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

### సోంపు గింజలు..

కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యను తగ్గించడంలో సోంపు గింజలు కూడా అద్భుతంగానే పనిచేస్తాయి. సోంపు గింజలను నేరుగా తినవచ్చు లేదా వీటిని నీటిలో మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇక రాత్రిపూట సోంపు గింజలను నీటిలో వేసి నానబెట్టి మరుసటి రోజు ఉదయం ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా ఏ చిట్కా పాటించినా కూడా సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. సోంపు గింజలను భోజనం చేసిన అనంతరం నమిలితే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్ ఉత్పత్తి అవదు. జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం కూడా పోతుంది.

### యాపిల్ సైడర్ వెనిగర్..

యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకోవడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా దీని వల్ల జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. ఒక గ్లాస్ నీటిలో పావు టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి భోజనం చేసే ముందు సేవించాలి. ఇలా తీసుకుంటుంటే గ్యాస్ ట్రబుల్ తగ్గిపోతుంది. ఇలా పలు రకాల చిట్కాలను పాటించడం వల్ల గ్యాస్ ట్రబుల్ సమస్య నుంచి సులభంగా విముక్తి పొందవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు సైతం మెరుగు పడుతుంది.

# మీ కంట్రోల్‌లోనే ఉన్నారా?




ఈ స్మార్ట్ యుగంలో మీరు మీ కంట్రోల్‌లో ఉన్నారని భావిస్తున్నారా! మీరు భ్రమల్లో పరిభ్రమిస్తున్నట్టే!! డిజిటల్ దునియాలో ట్రెండింగ్ ఐటమ్ ఏంటో తెలుసా? మీరే!! కృత్రిమ మేధ వికృత క్రీడలో మీరో సేల్డ్ ప్రొడక్ట్! ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉంది. మిమ్మల్ని అమ్మేసిన విషయం మీక్కూడా తెలియదు! ఇటీవల విడుదలైన '%జు=పా%' సినిమా ఈ విషయాన్ని క్లియర్‌గా చూపించింది. క్షణాల్లో మన పనులు చక్కబెడుతున్న ఏఐ మిమ్మల్ని రింగ్ మాస్టార్‌లా ఆడిస్తుందన్నది నిజం. కావాలంటే చెక్ చేసుకోండి.. గూగుల్ మీ ఆసక్తులకు తగ్గ వస్తువులకు సంబంధించిన నోటిఫికేషన్లు పంపిస్తుంది కదా! ఎప్పుడో ఏడాది కిందట దిగిన ఫొటోలు.. మళ్లీ రీక్యాప్ చేస్తుంది కదా! ఈ ఉదాహరణలు చాలు అరచేతిలో ఒదిగిపోయిన ఫోన్‌లో మీ జీవితమంతా ఇమిడిపోయిందని చెప్పడానికి. 'గోడలకు చెవులుంటాయ్' పాత సామెత! కానీ, ఇప్పుడు జేబులో ఉన్న ఫోనో.. ఒడిలో ఉన్న ల్యాపీనో వింటుందేమోనని సందేహించాల్సిందే! మైక్రోఫోన్, బిల్ట్‌ఇన్ కెమెరా.. ఈ రెండూ దేంట్లో ఉన్నా పరేషానే! ఇవి వాటంతట అవి మీ జీవితంలోకి ప్రవేశించవు. అవగాహనా రాహిత్యంతో మీరిచ్చే పర్మిషన్లు వాటిని యాక్టివేట్ చేస్తాయి. మనం పడుకున్నప్పుడు కూడా అవి మనల్ని గమనిస్తూ ఉంటాయి. మన మాటలు వింటుంటాయి. మన ఇన్‌బాక్స్‌లో మేసేజ్‌లను చదివేస్తాయి. మన టైమ్ బాగోకపోతే.. 'కంట్రోల్' సినిమాలో లాగా మనకు తెలియకుండానే మెసేజ్‌లకు రిట్కప్లెలు కూడా ఇచ్చేస్తుంటాయి. మన కమాండ్‌తో పనిచేసే గ్యాడ్జెట్ కేవలం యంత్రం అనుకుంటే పొరపాటే! ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఏం ఆలోచించకుండా పర్మిషన్స్ ఇచ్చేస్తుంటాం. విశేష అనుమతులు పొందిన ఏఐని ఆసరాగా చేసుకొని హ్యాకర్లు రకరకాల విన్యాసాలకు పాల్పడుతుంటారు. మీ ముఖాన్ని ఫేక్ చేయొచ్చు, మీ మాటల్ని వింటూ కరెక్ట్‌గా మిమిక్రీ చేయొచ్చు! ఈ రెండూ ఫేక్ చేయగలితే మీ పరిస్థితి 'కంట్రోల్' సినిమాలో కథానాయికలా మారిపోతుంది. దీనికి విరుగుడు డిజిటల్ డిటాక్షన్ మాత్రమే! స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని ఎంత తగ్గించుకుంటే మీరు అంత సేఫ్‌గా ఉన్నట్టు. యాప్‌లు ఇన్‌స్టాల్ చేసేటప్పుడు, వెబ్ సర్వీస్‌లు వినియోగించే ముందు టర్మ్స్ అండ్ కండీషన్స్ ఓపికగా చదవాలి! ఆ ఏం చదువుతాంలే అని ఓకే.. ఓకే.. అనుకుంటూ వెళ్లిపోతే, అసలుకే ఎసరొస్తుంది. సదరు యాప్‌లు, వెబ్ సర్వీస్‌లు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతూ మిమ్మల్ని వాటి కంట్రోల్‌లోకి తీసుకుంటాయి. అలా జరగొద్దంటే.. ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసే క్రమంలో 'ఓకే' అనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కాదని సామాజిక మాధ్యమాల్లో దుమ్మురేపాలన్న ఆలోచన ధోరణిని తగ్గించుకోవాలి. ఏఐ విప్లవాత్మకంగా విస్తరిస్తున్న తరుణంలో ఫోన్‌ను ఎడాపెడా వాడేసే సంస్కృతిని తగ్గించుకోవాలి. డిజిటల్ అక్షరాస్యత తప్పనిసరి. సమస్య ఏదైనా కుటుంబసభ్యులతో పంచుకోవాలి. లేదంటే.. 'కంట్రోల్' సినిమాలోని కథానాయికలా వర్చువల్ వరల్డ్‌కు సరెండర్ అవ్వాల్సి వస్తుందని గుర్తుంచుకోండి.

# సినిమా చిత్రం

## మెగా హీరోల రెండు సినిమాలు.. క్లారిటీ వచ్చేదెప్పుడో?





మెగా ఫ్యామిలీకి చెందిన హీరోలంతా తమ సినిమాలతో బిజీ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. షూటింగ్స్ లో పాల్గొంటూ మూవీస్ ను కంప్లీట్ చేస్తున్నారు. థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. అదే సమయంలో తమ అభిమాన హీరోల చిత్రాల కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్.

అయితే మెగా ఫ్యామిలీకి చెందిన ఇద్దరు బడా హీరోల రెండు సినిమాల రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ రావడం లేదని చెప్పాలి. ఇప్పటికే ఆ సినిమాల రిలీజ్ వాయిదా పడినా.. కొత్త విడుదల తేదీలపై మాత్రం అందరిలో సందిగ్ధత నెలకొంది. అవే మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు చిత్రాలు.

వశిష్ట దర్శకత్వం వహిస్తున్న విశ్వంభర.. మూవీ నిజానికి సంక్రాంతి కానుకగా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల వేసవికి వాయిదా పడింది. దీంతో టాలీవుడ్ లక్కీ డేట్ మే 9వ తేదీన సినిమా రిలీజ్ అవుతుందని అంచనా వేశారు. రీసెంట్ గా ప్రకటన కూడా వస్తుందని అనుకున్నారు. కానీ అలా ఏం జరగలేదు.ఇప్పటికే షూటింగ్ పూర్తి కాగా.. ప్రస్తుతం చిరు తన అప్ కమింగ్ మూవీతో బిజీ అయిపోయారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా పూజా కార్యక్రమాలు ఇటీవల జరిగాయి. కానీ విశ్వంభర రిలీజ్ పై క్లారిటీ లేదు. డిజిటల్ రైట్స్ డీల్ సెట్ అయ్యాకే మూవీ విడుదల తేదీ కన్ఫర్మ్ అవుతుందని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది.మరోవైపు, హరిహర వీరమల్లు మూవీ స్టార్ట్ అయ్యి చాలా ఏళ్లు అవుతుంది. పలు కారణాల వల్ల సినిమా బాగా లేట్ అయింది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్.. ఆంధ్ర రాజకీయాల్లో బిజీగా మారడంతో మూవీ హెూల్డ్ లోకి వెళ్ళిపోయింది. రీసెంట్ గా కొద్ది రోజుల క్రితం షూటింగ్ రీస్టార్ట్ అయింది. శరవేగంగా చిత్రీకరణను చేశారు మేకర్స్.కానీ పూర్తి చేయడానికి మరో 12 రోజుల పాటు పవన్ డేట్స్ ఇవ్వాల్సి ఉందట. అయితే నిజానికి హరిహర వీరమల్లు.. మార్చి 28న రిలీజ్ కావాల్సి ఉంది. కానీ మే9కి వాయిదా వేశారు మేకర్స్. ఇప్పుడు ఆ డేట్ న కూడా సినిమా రిలీజ్ అవ్వదేమోనని అంతా అనుమానపడుతున్నారు. మళ్లీ వాయిదా పడుతుందని అంటున్నారు.మే 9న నితిన్ తమ్ముడు, శ్రీ విష్ణు సింగిల్, బెల్లంకొండ శ్రీనివాస్ భైరవం సినిమాలు రిలీజ్ కానున్నాయి. దీంతో హరిహర వీరమల్లు.. మే నుంచి కూడా పోస్ట్ పోన్ అవుతుందని చెబుతున్నారు. మొత్తానికి విశ్వంభర, హరిహర వీరమల్లు చిత్రాల రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ లేనట్లే. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

## 60లో 30 ఆయనకే ఇచ్చారట..!



'తంగలాన్' నిరాశ పరచడంతో విక్రమ్ ఫ్యాన్స్ 'వీర ధీర శూర 2' సినిమాపై చాలా అంచనాలు పెంచుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విక్రమ్‌కి టైం కలిసి రావడం లేదు. ఎంత కష్టపడ్డా ఫలితం దక్కడం లేదు. ప్రతి సినిమాకి పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. దాంతో వీర ధీర శూర సినిమా ఫలితం ఎలా ఉంటుందా అనే అనుమానాలు కొందరు వ్యక్తం చేస్తే, కొందరు ఫ్యాన్స్ మాత్రం ఈ సినిమాపై చాలా నమ్మకంతో ఎదురు చూశారు. విక్రమ్ తన ప్రతి సినిమాకు ఎలా అయితే కష్టపడుతాడో ఈ సినిమా కోసం కూడా కష్టపడ్డాడు. అయితే మరోసారి విక్రమ్‌కి బ్యాడ్ టైం కంటిన్యూ అయింది. ఈ సినిమా ఆర్థిక ఇబ్బందుల కారణంగా విడుదల సమయంలో కాస్త ఇబ్బందులు ఎదుర్కొంది. 'వీర ధీర శూర 2' సినిమా ఆర్థిక ఇబ్బందుల కారణంగా విడుదల రోజు కోర్ట్ స్టేను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే నిర్మాతలు వేగంగా స్పందించడంతో ఆ రోజు సాయంత్రం వరకు స్టే ఎత్తి వేయడం, థియేటర్‌లో సినిమా రిలీజ్ కావడం జరిగింది. వీర ధీర శూర 2 సినిమాకు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురయ్యాయి అనే ప్రచారం జరిగిన నేపథ్యంలో అసలు ఈ సినిమా బడ్జెట్ ఎంత అనే చర్చ మొదలైంది. చిత్ర యూనిట్ సభ్యులు ఇటీవల బడ్జెట్‌తో పాటు విక్రమ్ పారితోషికం, ఇతర సినిమా మేకింగ్ కాస్ట్ గురించి అనధికారికంగా చెప్పుకొచ్చారు. ఆఫ్ ది రికార్డ్ లెక్కల ప్రకారం వీర ధీర శూర 2 సినిమా కోసం నిర్మాతలు రూ.60 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ఖర్చు చేసిన మొత్తం రూ.60 కోట్లలో విక్రమ్‌కి పారితోషికంగా రూ.30 కోట్లు ఇచ్చారని తెలుస్తోంది. మిగిలిన రూ.30 కోట్లతో ఇతర నటీ నటుల పారితోషికాలు ఇవ్వడంతో పాటు, సినిమా మేకింగ్‌కి ఖర్చు చేశారని తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. కేవలం 30 కోట్లలో నటీనటుల పారితోషికాలు, మేకింగ్ ఎలా సాధ్యం అంటూ ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమా మీడియం రేంజ్ బడ్జెట్‌తో రూపొందిన కారణంగా నిర్మాతలు సేఫ్ అని కోలీవుడ్ వర్గాల్లో బలంగా టాక్ వినిపిస్తుంది. తమిళనాట సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో మంచి వసూళ్లు నమోదు అవుతున్నాయి.

మోహన్‌లాల్ నటించిన ఎల్ 2 : ఎంపురాన్ సినిమా ఉన్నప్పటి ఉన్నకీ ఈ సినిమాకు డీసెంట్ ఓపెనింగ్స్ నమోదు అయ్యాయట. ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కిన నేపథ్యంలో ప్రిక్వెల్‌ను చేస్తామంటూ దర్శకుడు ఎస్ యు అరుణ్ కుమార్ ప్రకటించాడు. విభిన్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన వీర ధీర శూర 2 సినిమా విక్రమ్ ఫ్యాన్స్‌కి సంతృప్తిని కలిగించింది అని తమిళ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తెలుగులోనూ విడుదలైన ఈ సినిమాకు పెద్దగా పాజిటివ్ రెస్పాన్స్ రాలేదు, దాంతో వసూళ్లు సైతం అంతంత మాత్రమే ఉన్నాయి. వరుస ఫ్లాప్స్ పడ్డా విక్రమ్ రూ.30 కోట్ల పారితోషికం అందుకోవడం ఆశ్చర్యంగా ఉందని కొందరు కామెంట్ చేస్తుంటే, యంగ్ హీరోలకు సమానంగా విక్రమ్ మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరు కుంటున్నారు.

## ప్రభాస్ తో మళ్లీ బాలీవుడ్ బ్యూటీ.. సో లక్కీ

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఓవైపు మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ ను.. మరోవైపు హను రాఘవపూడి డైరెక్షన్ లో పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంప్లీట్ చేస్తున్నారు. త్వరలోనే ఆ రెండు సినిమాలతో థియేటర్లలో సందడి చేయనున్నారు మన డార్లింగ్. అయితే హను రాఘవపూడి మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వరుస షెడ్యూళ్లతో మేకర్స్ చిత్రీకరణను త్వరగా పూర్తి చేసే యోచనలో ఉన్నారు. ఇప్పటికే ఆ సినిమాలో హీరోయిన్ గా కొత్త అందం ఇమాన్వీని ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. ఇన్ స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ అయిన ఆమె.. ప్రభాస్ మూవీతో ఎంట్రీ ఇస్తోంది. ఇప్పుడు ఆ మూవీలో మరో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీని ఫిక్స్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. రీసెంట్ గా దిశా పటానీని మేకర్స్ సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు కూడా జరిగినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఆమెను ఇప్పటికే ఫిక్స్ చేశారని మరికొందరు కామెంట్లు పెడుతున్నారు.



అయితే దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. అదే సమయంలో దిశా పటానీ ఓకే చెబితే.. ఆమె మరోసారి ప్రభాస్ తో జత కట్టినట్లు అవుద్దన్న విషయం తెలిసిందే. ఇప్పటికే కల్కి మూవీలో ప్రభాస్, దిశా పటానీ స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇప్పుడు హను రాఘవపూడి మూవీలో మళ్లీ జోడీగా నటించనున్నట్లు సమాచారం. ఆ సినిమా తర్వాత కల్కి 2898 ఏడీ సీక్వెల్ లో కూడా ప్రభాస్, దిశా పటానీ జోడీగా సందడి చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అందుకు దిశా ఓకే చెప్పేసిందని టాక్ వినిపిస్తోంది. త్వరలో స్టార్ట్ కానున్న షూటింగ్ లో కూడా పాల్గొనుందని తెలుస్తోంది. అలా టాలీవుడ్ లో అమ్మడు బిజీ కానుందన్నమాట. దిశా విషయానికొస్తే.. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని లైమ్ లైట్ లోకి వచ్చింది. ఆ తర్వాత మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లోఫర్ సినిమాతో టాలీవుడ్ హీరోయిన్ గా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో బాలీవుడ్ కు షిఫ్ట్ అయిన బ్యూటీ.. కల్కి మూవీతో మళ్లీ అడుగు పెట్టింది. ఇప్పుడు ఇక్కడ మంచి అవకాశాలు అందుకుంటోంది!

## దుమ్ముదులుపుతున్న చిన్న సినిమా

కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు స్టార్ హీరో సినిమానా?, స్టార్ డైరెక్టర్ సినిమానా? అని చూడటం లేదు. చిన్న సినిమా అయినా సరే కంటెంట్ ఆలోచింపజేసే విధంగా ఉంటే ఆ సినిమాలకు బ్రహ్మరథం పడుతున్నారు. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నారు. ఇది చాలా సినిమాల విషయంలో రుజువైంది కూడా. తాజాగా మరోసారి చిన్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతూ కలెక్షన్‌ల వర్షం కురిపిస్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై నిర్మించిన తాజా చిత్రం %-%కోర్ట్ : స్టేట్ వర్సెస్ నోబడీ%-%. ప్రియదర్శి కీలక పాత్రలో నటించగా హర్షా రోషన్, శ్రీదేవి, శివాజీ ప్రధాన పాత్రల్లో నటించారు. థియేటర్‌కి తక్కువ.ఓటీటీకి ఎక్కువ అనే కామెంట్‌లు నిర్మాణం నుంచే వినిపించినా సినిమాపై నమ్మకంతో హీరో నాని ఈ మూవీని థియేట్రికల్ రిలీజ్ చేయడం తెలిసిందే. ఎలాంటి అంచనాలు లేకుండా మార్చి 14న విడుదైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తూ విమర్శకులని విస్మయానికి గురి చేస్తోంది. పది కోట్లలోపు బడ్జెట్‌తో కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటి వరకు రూ.50 కోట్లకు పైనే రాబట్టింది. ఓవర్సీస్‌లోనూ సత్తాచాటుతూ వన్ మిలియన్‌మార్కుని దాటేసి అక్కడ కూడా దుమ్ముదులిపేస్తోంది. ఇక ఇదే తరహాలో మరో చిన్న సినిమా కూడా బాక్సాఫీస్‌ని రఫ్ఫాడించేస్తోంది. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ నటించిన మూవీ %-%మ్యాడ్ స్క్వేర్‌ది.%-%. మ్యాడ్ మూవీకి సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకొచ్చిం లాజిక్‌లతో సంబంధంలేకుండా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. లడ్డుగాని పెళ్లి నేపథ్యంలో సాగే వినోదాత్మక కథగా ఆద్యంత యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు కళ్యాణ్ శంకర్ రూపొందించారు. రిలీజ్ రోజు మిక్స్డ్ టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ తొలి రోజు వసూళ్లతో ఆశ్చర్యపరిచింది. ఇప్పటి వరకు ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా 60 కోట్లకు పైనే రాబట్టడం విశేషం. ఇలా చిన్న సినిమాలుగా విడుదలై వరల్డ్ వైడ్‌గా ఈ రెండు సినిమాలు కాసుల వర్షం కురిపిస్తుండటంతో చిన్న సినిమాల నిర్మాతలు మరింత జోష్‌తో మరిన్ని చిన్న చిత్రాలని నిర్మించడానికి ముందుకొస్తుండటం విశేషం.




## అందమైన స్టైలిష్ బేబమ్మ!



ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్స్ సరసన నిలిచింది. మొదటి సినిమా సూపర్ హిట్ కావడంతో అర డజనుకు పైగా సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంది. ఉప్పెన తర్వాత కూడా ఈమె నటించిన రెండు మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కానీ ఆ తర్వాత నుంచి ఈమె డౌన్ ఫాల్ మొదలైంది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడి యొక్క క్రేజ్ తగ్గింది. ఇటీవల ఈమెకు తెలుగులో సినిమా ఛాన్స్‌లే దక్కడం లేదు. అయితే తమిళ్, మలయాళంలో ఈమె సినిమాలు చేస్తోంది. తెలుగులో చివరగా ఈమె శర్వానంద్‌తో కలిసి మనమే సినిమాతో వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచింది. అయితే ఓటీటీలో ఈ సినిమాకు మంచి స్పందన దక్కింది. సోషల్ మీడియాలో కృతి శెట్టికి మంచి ఫాలోయింగ్ ఉంది. ఈమె నటించిన సినిమాల వల్ల కంటే సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తుంది. దాదాపుగా 9 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో కలిగి ఉన్న ఈమె తన ఫాలోవర్స్ కోసం అందమైన ఫోటోలను రెగ్యులర్‌గా షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి ఈమె తన అందమైన స్టైలిష్ లుక్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఒక అవార్డ్ వేడుకలో కృతి శెట్టి ఈ స్టైలిష్ ఔట్ ఫిట్‌లో కనిపించింది. బోల్డెన్ కలర్‌లో టాప్‌తో బ్లాక్ కలర్ బోటమ్‌తో కృతి శెట్టి ఆకట్టుకుంది. పెద్దగా స్కిన్ షో చేయకుండానే చూపించాల్సినంత చూపిస్తూ ఆకట్టుకున్న కృతి శెట్టి ఫోటోలు ఎప్పటిలాగే వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈమె సొంతం అంటూ ఉంటారు. ఈ ఫోటోల్లో మరోసారి కృతి శెట్టి తన అందమైన రూపంతో సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే ఈ ఫోటలతో కృతి శెట్టి మల్లో ఆఫరికొన్ని సినిమార్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ఉప్పెన సినిమాలో బేబమ్మ పాత్రలో కనిపించిన కృతి శెట్టి తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది. అంతలోనే వరుస ఫ్లాప్స్ కారణంగా ఆఫర్లు కోల్పోయింది. ప్రస్తుతం మలయాళం, తమిళ్‌లో చేస్తున్న సినిమాల కారణంగా మరోసారి టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకుంటుందేమో చూడాలి. ఇలాంటి అందమైన ఫోటో షూట్స్ కారణంగా చాలా మంది హీరోయిన్స్ పోయిన ఆఫర్లను సొంతం చేసుకున్నారు. కనుక ఈమె సైతం మళ్లీ టాలీవుడ్ నుంచి పిలుపు రావాలంటే ఇలాంటి అందమైన స్టైలిష్ ఫోటో షూట్స్‌ను షేర్ చేయాల్సిన అవసరం ఉందని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

## నానికి రిస్క్ లు అలవాటే కదా..?

ఈ మధ్యనే నిర్మాతగా కోర్ట్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు న్యాచురల్ స్టార్ నాని. ఓ పక్క హీరోగా సక్సెస్ ఫుల్ సినిమాలు అందిస్తూ మరోపక్క నిర్మాతగా కూడా తన అభిరుచికి తగిన సినిమాలు చేస్తుంది. హీరోగా నిర్మాతగా నాని డబుల్ రోల్ పరిశ్రమకు ఎంతో సపోర్ట్ గా ఉంటుంది. సినిమా విషయంలో నాని తీసుకునే కొన్ని నిర్ణయాలు కాస్త సాహసోపేతంగా ఉన్నా అందుకు తగినట్టుగానే ఫలితాలు ఉంటాయి.కోర్ట్ సినిమా ఈ రేంజ్ సక్సెస్ అయ్యింది అంటే అది నాని వల్లే. ఎందుకంటే నాని నిర్మించాడు కాబట్టే ఆ సినిమా ఇంతగా జనాల్లోకి వెళ్లింది. ప్రియదర్శి తప్ప అందులో పెద్దగా తెలిసిన నటులు కూడా లేరు కానీ నాని బ్రాండ్ తో వచ్చిన సినిమా కాబట్టి 50 కోట్ల మార్క్ కలెక్షన్స్ రాబట్టింది. ఇక నిన్నటి దాకా కోర్ట్ పనుల్లో బిజీగా ఉన్న నాని నెక్స్ట్ రిలీజ్ హిట్ 3 మీద ఫోకస్ పెట్టాడు. శైలేష్ కొలను డైరెక్ట్ చేసిన హిట్ థర్డ్ ఫ్రాంచైజ్ సినిమాకు ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. రీసెంట్ గా రిలీజైన ఈ సినిమా టీజర్ అంచనాలు పెంచింది. ఐతే ఈ సినిమా తర్వాత నాని శ్రీకాంత్ ఓదెలతో చేస్తున్న ప్యారడైజ్ సినిమా విషయంలో మరోసారి రిస్క్ చేస్తున్నట్టు తెలుస్తుంది. నానికి రిస్క్ అలవాటేగా అనుకోవచ్చు.. ఇంతకీ ప్యారడైజ్ విషయంలో నాని ఏం చేస్తున్నాడు అంటే. పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ ప్లాన్ చేస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ గా ఒక కొత్త అమ్మాయికి ఛాన్స్ ఇస్తున్నారట.యికి ఛాన్స్ అంటే తెలుగులో కొత్త కానీ ఆల్రెడీ వేరే భాషల్లో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసిన కథానాయికనే తెస్తున్నారట. ప్యారడైజ్ సినిమా నాని కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో వస్తున్న సినిమా. ఈ సినిమా విషయంలో ప్రతి నిర్ణయం సినిమా మీద ఎఫెక్ట్ పడేలా చేస్తుంది. అలాంటిది నాని ఇలా కొత్త హీరోయిన్ తో చేయడం కాస్త రిస్కే అని చెప్పొచ్చు. ఐతే ఆల్రెడీ సౌత్ లో ఉన్న హీరోయిన్స్ అందరితో జత కట్టిన నాని మళ్లీ వాళ్లను రిపీట్ చేయడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తుంది. ఐతే కంటెంట్ మీద నమ్మకంతో సినిమాలు చేసే నాని ఎలాంటి డెసిషన్ తీసుకున్నా నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుంది. మరి ప్యారడైజ్ విషయంలో తన నిర్ణయం ఎలా ఉండబోతుందో చూడాలి.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332